


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 13-10-2026 | సంపుటి - 31 | సంచిక - 141 | రూ : 4 | పేజీలు: 8

సీఈసీని ఎందుకు
కాపాడుతున్నారు?

- ఆయన్ని తొలగించడానికి మోదీ, షాలకు అభ్యంతరాలేంటి?
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నలు
- దిల్లీలో ర్యాలీకి ముందు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం
- మరో స్వాతంత్య్ర పోరాటం స్థాయిలో ఉద్యమించాలని దిశానిర్దేశం



దిల్లీ: ‘‘భారత ఎన్నికల సంఘం తీసుకుంటున్న నిర్ణయాల్లో తప్పులు జరుగుతున్నాయని అందులోని ఇద్దరు సభ్యులే చెబుతున్నారు. అలాంటప్పుడు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చర్యలు తీసుకో తరువాయి 2లో




నేత్ర పర్వం.. శిలాన్యాసం

- ఖమ్మంలో వైభవోపేతంగా శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రానికి భూమి పూజ
- ప్రజలందరూ ఒకే కుటుంబంలా జీవించాలంటూ చినజీయర్ స్వామి ఉద్బోధ

ఖమ్మం: ‘మన ధర్మం ప్రపంచానికే ఆదర్శం. వసుదైక కుటుంబమనే వైదిక (భగవత్) సంప్రదాయం మనది. కులం, పేదాధనికా భేదం లేకుండా ఒకే కుటుంబంలా జీవించాలి’ అని త్రిదండి చినజీయర్ స్వామి ఉద్బోధించారు. ఖమ్మం నగర పరిధిలో కొత్తగూడెం అల్లీపురం గ్రామాల మధ్య తితిదే ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీవేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రానికి సోమవారం అంగరంగ వైభవంగా భూమిపూజ నిర్వహించారు. తితిదే వేదపండితుల సమక్షంలో చినజీయర్ స్వామి చేతుల మీదుగా శిలాన్యాస పూజలు చేపట్టారు. నేత్రపర్వంగా సాగిన ఈ వేడుకలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తితిదే ఛైర్మన్ తరువాయి 2లో

ఆర్థిక శాస్త్ర నోబెల్ విజేతలు
రాబర్ట్ హాల్, వుడ్‌ఫోర్డ్






2లో

- స్థూల ఆర్థిక స్థిరీకరణకు అవసరమైన సూక్ష్మ ఆర్థిక పునాదులపై పరిశోధనకు గుర్తింపు
- స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న హాల్
- వుడ్‌ఫోర్డ్ కొలంబియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉన్న వుడ్‌ఫోర్డ్
- ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధాన నిర్ణయాలకు వీరి పరిశోధనలు ప్రయోనకరం
- ఆర్థిక శాస్త్ర బహుమతిని స్వీడన్ కేంద్ర బ్యాంకు 1968లో ఏర్పాటు

దక్షిణ కోస్తా, రాయలసీమకు
భారీ వర్ష సూచన

- రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశం
- అక్టోబర్ 14 నుంచి దక్షిణ కోస్తాంధ్ర, తమిళనాడులో భారీ వర్షా లు 4లో
- రాయలసీమ, కేరళ, కర్ణాటకలోనూ విస్తారంగా వానలు కురిసే సూచన



మోదీ పట్టుకు ట్రంప్ విలవిల..
అమెరికా మాజీ అధికారి వెల్లడి

- మోదీ హ్యాండ్‌షేక్‌తో ట్రంప్ ఇబ్బంది పడ్డారన్న జాన్ బోల్టన్
- మోదీ శారీరక బలాన్ని ప్రస్తావించిన మాజీ సలహాదారు
- ఆర్‌టీ ఇంటర్నేషనల్ కార్యక్రమంలో బోల్టన్ వ్యాఖ్యలు
- ట్రంప్ హ్యాండ్‌షేక్ శైలిపై గతంలోనూ చర్చ
- ఎదుటివారిని తనవైపు లాగే అలవాటు ట్రంప్‌కు ఉందన్న విశ్లేషణ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హ్యాండ్‌షేక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎదుటివారితో కరచాలనం చేస్తూనే తనవైపు బలంగా లాగడం ఆయన శైలిగా మారింది. ప్రపంచ నేతలతో ట్రంప్ కరచాలనం చేసిన సందర్భాలు గతంలో చాలాసార్లు చర్చకు వచ్చాయి. అయితే, ప్రధాని నరేంద్ర మోదీతో కరచాలనం చేసినప్పుడు మాత్రం ట్రంప్ ఊపిరి తీసుకోవడానికి తరువాయి 2లో

ఆసుపత్రుల దోపిడీపై కేంద్రం కొరడా
రాష్ట్రాలకు ఆదేశాలు

- వైద్య సేవల్లో పారదర్శకత పెంచేందుకు కేంద్రం కీలక నిర్ణయం
- ఆసుపత్రుల్లో చికిత్స చార్జీలను స్పష్టంగా ప్రదర్శించాలని రాష్ట్రాలకు ఆదేశం
- రోగులు ముందే ఖర్చుపై అంచనా వేసుకునేందుకు ఈ నిర్ణయం దోహదం
- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ఈ నిబంధనలు అమలు చేయాలని సూచన



2లో

విదేశీ రోగులకు అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రదర్శించాలని విజ్ఞప్తి

ట్యాంకర్‌పై డ్రోన్ దాడి..
ఇద్దరు భారత నావికులు మిస్సింగ్

- మరో 9 మంది సిబ్బందిని సురక్షితంగా కాపాడిన అధికారులు
- గల్లంతైన వారి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు
- పరిస్థితిని పర్యవేక్షిస్తున్న భారత ప్రభుత్వం



2లో



సౌదీపై దాడి: రంగంలోకి అమెరికా..
మరింత భీకరంగా యుద్ధం?

- సౌదీపై హూతీల దాడులతో పెరిగిన ప్రాంతీయ ఉద్రిక్తతలు
- యెమెన్‌లో సౌదీ మద్దతుతో ప్రభుత్వ దళాల ఎదురుదాడి
- అమెరికా ప్రత్యక్ష సైనిక చర్య చేపట్టే అవకాశంపై చర్చ
- సౌదీ రక్షణకు టర్కీ, పాకిస్థాన్ మద్దతు కీలకం
- హూతీల క్షిపణులు, డ్రోన్లు సౌదీకి సవాలు 2లో

సీఈసీని ఎందుకు కాపాడుతున్నారు?

దిల్లీ: ''భారత ఎన్నికల సంఘం తీసుకుంటున్న నిర్ణయాల్లో తప్పులు జరుగుతున్నాయని అందులోని ఇద్దరు సభ్యులే చెబుతున్నారు. అలాంటప్పుడు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవడానికి ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షాలకు ఉన్న అభ్యంతరాలేంటి, ఆయన్ని ఎందుకు కాపాడుతున్నారు, మీతో కలిసి ఓట్లు తొలగించడమే ఇందుకు కారణం కాదా'' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పిలుపుతో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో.. దిల్లీలో సోమవారం ఇండియా కూటమి చేపట్టిన 'మార్చ్‌ ఫర్‌ డెమోక్రసీ' ర్యాలీలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌ గౌడ్‌ సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు సోమవారం దిల్లీకి తరలివచ్చారు. ర్యాలీకి ముందు.. పోరాట పంథాపై తెలంగాణభవన్‌లోని అంబేడ్కర్‌ ఆడిటోరియంలో శ్రేణులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ''ఆనాడు భగత్‌సింగ్‌ నేతృత్వంలో సైమన్‌ గో బ్యాక్‌ నినాదమే దేశ స్వాతంత్ర్య పోరాటానికి దారులు వేసింది. నేడు రాహుల్‌గాంధీ నేతృత్వంలో జ్ఞానేశ్‌ గో బ్యాక్‌ నినాదమే భాజపా నుంచి దేశానికి విముక్తి కల్పిస్తుంది. దీన్నే మరో స్వాతంత్ర్య పోరాటస్థాయిలో ఉద్యమాన్ని కొనసాగిద్దాం.

*** ఓట్ల చోరీతో అధికారం నిలబెట్టుకునే పన్నాగం**

భాజపా ఉనికి ఉన్న రాష్ట్రాల్లో సర్‌ ద్వారా ఓట్లను తొలగించి అధికారాన్ని కైవసం చేసుకుంది. బెంగాల్‌, బిహార్‌, హరియాణా, మహారాష్ట్రల్లో భాజపా ప్రభుత్వాలు ఏర్పాటవడమే ఇందుకు ఉదాహరణ. సర్‌ అమలు చేయని, భాజపా ఉనికి లేని రాష్ట్రాల్లోనే ఇతర పార్టీలు విజయం సాధించాయి. 2014లో దేశంలో 81 కోట్ల ఓట్లు ఉండేవి. 2019లో 91 కోట్లకు, 2024లో 97 కోట్లకు పెరిగాయి. మరి 2029 ఎన్నికల నాటికి ఎన్ని ఉండాలి? సర్‌ పేరిట ఇప్పటికే 13 కోట్లు తొలగించారు. ఇంకో ఐదారు కోట్ల ఓట్లు తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుత దేశ జనాభా 140 కోట్లు. సరాసరిగా 7075% లెక్కేసుకుంటే 100 కోట్లకు పైగా ఓట్లు ఉండాలి. తొలగించినవి పోను 84 కోట్లే ఉన్నాయి. 81, 91, 97 కోట్ల ఓట్లు ఉన్నప్పుడు జనాభా ఎంత? 13 కోట్ల ఓట్లు తొలగించినప్పుడు జనాభా ఎంత? జనాభా పెరిగితే ఓట్లు పెరగాలి కదా? దీనికి ప్రధాని పార్లమెంట్‌లో సమాధానం చెప్పాల్సిందే.

ప్రజల మధ్య విభజన తేవాలనే కుట్ర

కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా... దేశంలో శ్రీమంతులు, భాజపా అనుకూలురనే రెండు వర్గాలను సృష్టిస్తోంది. వీరికే ఓటు హక్కు ఉండేలా చూస్తోంది. ఇక పేదలు, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, భాజపాకు వ్యతిరేకంగా ఓటేసేవారికి ఓటు లేకుండా చేస్తోంది. ఒక్కసారి ఓటు కోల్పోతే వారిని ఎవ్వరూ పలకరించరు. రేషన్‌కార్డు రద్దవుతుంది. క్రమంగా సంక్షేమ పథకాలనూ నిలిపివేస్తారు. ఈ కుట్రలను తిప్పికొట్టడానికే కాంగ్రెస్‌ పోరాడుతోంది.

*** సర్‌తో ఓట్లు చేర్చాల్సింది పోయి తొలగిస్తున్నారు...**

దేశ విభజన తర్వాత కోట్ల మంది ప్రజలు పాకిస్థాన్‌ నుంచి భారత్‌కు తరలివచ్చారు. వారందరికీ ఓటు హక్కు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని నాటి ప్రధాని నెహ్రూ ఆలోచన. 1950 నాటి ఎన్నికల జాబితాల తయారీ ప్రక్రియలో... మీ తండ్రి, తాత ఎవరు, ఎక్కడ నుంచి వచ్చారని కొన్ని కాలమ్స్‌ పెట్టారు. ఇందిరాగాంధీ, వాజ్‌పేయీల హయాంలో.. లిస్ట్‌లో లేని వారికి ఓటు కల్పించడానికే సర్‌ను ఉపయోగించారు. 2014లో భాజపా వచ్చాక, అధికారాన్ని పదిలం చేసుకోవాలని... ప్రాంతాలు, భాషలు, జాతులు, మతాల మధ్య చిచ్చుపెట్టారు. తమను వ్యతిరేకించే వారి ఓట్లన్నీ తొలగించాలని కుట్ర పన్నారు.

*** సీఈసీ నియామకంలోనూ భాజపా కుట్ర**

ఎన్నికల ప్రధాన అధికారిని.. ప్రధాని, ప్రధాన ప్రతిపక్షనేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కమిటీగా ఏర్పడి ఎన్నుకునేవారు. 2023లో మోదీ ప్రభుత్వం చట్టాన్ని సవరించి ఈ ఎన్నిక కమిటీలో సీజేఐని తొలగించి, కేంద్ర హోంశాఖ మంత్రిని తీసుకొచ్చింది. జ్ఞానేశ్‌కుమార్‌ వద్దని రాహుల్‌గాంధీ పూర్తిగా వ్యతిరేకించినా.. ప్రతిపక్షం గొంతు నొక్కుతూ ప్రధాని, హోంమంత్రి ఆయన్నే నియమించారు. వారిచ్చిన టాస్క్‌ ప్రకారమే.. బిహార్‌, బెంగాల్‌, హరియాణా, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్‌లలో ఆ పార్టీని వ్యతిరేకిస్తున్న దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనారిటీలు, యువత ఓట్లను జ్ఞానేశ్‌కుమార్‌ తీసేయించారు. సోషల్‌ మీడియాను ఏఐతో అనుసంధానించి.. భాజపాకు, మోదీకి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్న వారి ఓట్లనూ తొలగిస్తున్నారు. ఈ కుట్రను మొదటిసారిగా బయటపెట్టింది రాహుల్‌గాంధీ. ఆయన నేతృత్వంలో భాజపా దురాగతాలను సమర్థంగా తిప్పికొడతాం'' అని వివరించారు.

నేత్ర పర్వం.. శిలాన్యాసం

ఖమ్మం: 'మన ధర్మం ప్రపంచానికే ఆదర్శం. వసుదైక కుటుంబమనే వైదిక (భగవత్‌) సంప్రదాయం మనది. కులం, పేదాధనికా భేదం లేకుండా ఒకే కుటుంబంలా జీవించాలి' అని త్రిదండి చినజీయర్‌ స్వామి ఉద్బోధించారు. ఖమ్మం నగర పరిధిలో కొత్తగూడెం అల్లీపురం గ్రామాల మధ్య తితిదే ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీవేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రానికి సోమవారం అంగరంగ వైభవంగా భూమిపూజ నిర్వహించారు. తితిదే వేదపండితుల సమక్షంలో చినజీయర్‌ స్వామి చేతుల మీదుగా శిలాన్యాస పూజలు చేపట్టారు. నేత్రపర్వంగా సాగిన ఈ వేడుకలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తితిదే ఛైర్మన్‌ బీఆర్‌ నాయుడు, జేఈఓ శరత్‌ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులనుద్దేశించి చినజీయర్‌ స్వామి మాట్లాడుతూ.. ''ఆశ్వయుజ మాసంలో సోమవారం రోజున శ్రీవేంకటేశ్వర స్వామి భూమిపై అడుగుపెట్టారు. అదే రోజు ఆలయ నిర్మాణానికి పూజలు చేయడం శుభసూచకం. తితిదే దివ్యాలయ నిర్మాణానికి సంకల్పించడం అభినందనీయం. తోచిన సాయం అందించి దేవాలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి'' అని చినజీయర్‌ స్వామి పేర్కొన్నారు. జిల్లాలో ఏ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని చేపట్టినా తుమ్మల సహకరిస్తుంటారని అభినందించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. 'ఆలయ నిర్మాణంలో భాగస్వామిని కావడం నా పూర్వ జన్మసుకృతం. ఇందుకు సహకరించిన రెండు రాష్ట్రాల సీఎంలకు కృతజ్ఞతలు. శ్రీరాముడి అనుగ్రహంతో భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణం జరుగుతోంది. శ్రీనివాసుడి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దివ్యాలయం నిర్మిస్తున్నాం' అని పేర్కొన్నారు. తితిదే ఛైర్మన్‌ బీఆర్‌ నాయుడు మాట్లాడుతూ.. 'దేశవ్యాప్తంగా ఏడాదిలో 5 వేల దేవాలయాలు నిర్మించడానికి తితిదే ప్రణాళికలు రూపొందించింది.

మోదీ పట్టుకు ట్రంప్‌ విలవిల.. అమెరికా మాజీ అధికారి వెల్లడి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌ హ్యాండ్‌షేక్‌ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎదుటివారితో కరచాలనం చేస్తూనే తనవైపు బలంగా లాగడం ఆయన శైలిగా మారింది. ప్రపంచ నేతలతో ట్రంప్‌ కరచాలనం చేసిన సందర్భాలు గతంలో చాలాసార్లు చర్చకు వచ్చాయి. అయితే, ప్రధాని నరేంద్ర మోదీతో కరచాలనం చేసినప్పుడు మాత్రం ట్రంప్‌ ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడ్డారని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్‌ బోల్టన్‌ వెల్లడించారు. ఆర్‌టీ ఇంటర్నేషనల్‌ కార్యక్రమం 'న్యూ ఆర్డర్‌ విత్‌ అఫ్షిన్‌ రత్తాన్సీ'లో పాల్గొన్న బోల్టన్‌ ఈ విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ ఇంటర్వ్యూ వీడియోను 'ఎక్స్‌'లోనూ పంచుకున్నారు. ''ఒకసారి ట్రంప్‌తో ప్రధాని మోదీ చాలా బలంగా కరచాలనం చేశారు. ట్రంప్‌ ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడ్డారు. మోదీ ఎంత బలవంతుడో ఈ సంఘటన గుర్తు చేస్తుంది'' అని బోల్టన్‌ వ్యాఖ్యానించారు. ట్రంప్‌ హ్యాండ్‌షేక్‌ శైలి అమెరికా మీడియాలో గతంలోనూ విస్తృతంగా చర్చకు వచ్చింది. ఎదుటివారి చేతిని పట్టుకుని తనవైపు లాగడం ద్వారా ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తారని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. 2017లో 'ది వాషింగ్టన్‌ పోస్ట్‌' కథనం కూడా ట్రంప్‌ కరచాలనం చేసే తీరును ప్రస్తావించింది. అప్పటి ఉపాధ్యక్షుడు మైక్‌ పెన్స్‌, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవికి నామినేట్‌ అయిన నీల్‌ గోర్సచ్‌, అప్పటి జపాన్‌ ప్రధాని షింజో అబేతో ఆయన కరచాలనం చేసిన సందర్భాలను ఉదాహరణలుగా పేర్కొంది. అదే ఏడాది సీఎన్‌ఎన్‌ కూడా ట్రంప్‌ హ్యాండ్‌షేక్‌పై విశ్లేషణ ప్రసారం చేసింది. ఆయన ఎదుటివారిని ఒక్క క్షణం పాటు తమ బ్యాలెన్స్‌ కోల్పోయేలా లాగుతారని బాడీ లాంగ్వేజ్‌ నిపుణుడు క్రిస్‌ ఉల్రిచ్‌ వ్యాఖ్యానించారు. సీబీఎస్‌ న్యూస్‌తో మాట్లాడిన మరో నిపుణుడు డాన్‌ ఖోరీ ఈ విధానాన్ని ఆధిపత్యాన్ని చాటే చర్యగా అభివర్ణించారు. ట్రంప్‌ 'షేక్‌ హ్యాండ్‌'లను ది వాషింగ్టన్‌ పోస్ట్‌ 'ట్రంప్‌షేక్స్‌'గా పేర్కొనగా, టైమ్‌ పత్రిక వాటిని ఆధిపత్యం కోసం జరిగే పోరాటంగా అభివర్ణించింది. అప్పటి కెనడా ప్రధాని జస్టిన్‌ ట్రూడో, ఫ్రాన్స్‌ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌ మేక్రాన్‌లతో ట్రంప్‌ కరచాలనం చేసిన సందర్భాలు కూడా అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. ఇప్పుడు బోల్టన్‌ చెప్పిన మోదీతో కరచాలనం ఉదంతం ఈ చర్చకు మరో ఆసక్తికరమైన అంశంగా నిలిచింది.

ఆర్థిక శాస్త్ర నోబెల్‌ విజేతలు రాబర్ట్‌ హాల్‌, వుడ్‌ఫోర్డ్‌

ఆర్థిక శాస్త్రంలో 2026 నోబెల్‌ బహుమతిని అమెరికా ఆర్థికవేత్తలు రాబర్ట్‌ ఈ. హాల్‌, మైఖేల్‌ వుడ్‌ఫోర్డ్‌కు ప్రకటించారు. స్థూల ఆర్థిక వ్యవస్థలో ఒడుదొడుకులను నియంత్రించేందుకు ఉపయోగపడే నమూనాల రూపకల్పనకు అవసరమైన సూక్ష్మ ఆర్థిక పునాదులపై వారు చేసిన పరిశోధనకు ఈ పురస్కారం దక్కింది. స్టాక్‌హోమ్‌లోని రాయల్‌ స్వీడిష్‌ అకాడమీ ఆఫ్‌ సైన్సెస్‌ సోమవారం ఈ విషయాన్ని ప్రకటించింది. రాబర్ట్‌ ఈ. హాల్‌ స్టాన్‌ఫోర్డ్‌ యూనివర్సిటీలో ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మైఖేల్‌ వుడ్‌ఫోర్డ్‌ కొలంబియా యూనివర్సిటీలో రాజకీయ ఆర్థికశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. వీరి పరిశోధనలు ఆర్థిక వ్యవస్థలో వృద్ధి, మాంద్యం వంటి పరిస్థితులను ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంకులు మరింత సమర్థంగా ఎదుర్కొనేందుకు తోడ్పడతాయి. ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకునే మార్పులను అర్థం చేసుకుని తగిన విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ అధ్యయనాలు కీలకంగా నిలుస్తాయి. ఆర్థిక శాస్త్రంలో ఈ పురస్కారాన్ని అధికారికంగా 'ఆల్ఫ్రెడ్‌ నోబెల్‌ స్మారకార్థం స్వెరిజెస్‌ రిక్స్‌బ్యాంక్‌ ఆర్థిక శాస్త్ర బహుమతి' అని పిలుస్తారు. స్వీడన్‌ కేంద్ర బ్యాంకు 1968లో దీన్ని ఏర్పాటు చేసింది. 1969లో తొలిసారిగా ప్రదానం చేశారు. ఆల్ఫ్రెడ్‌ నోబెల్‌ తన వీలునామాలో పేర్కొన్న అసలు ఐదు నోబెల్‌ బహుమతుల్లో ఆర్థిక శాస్త్ర పురస్కారం లేదు. అయినప్పటికీ మిగతా నోబెల్‌ పురస్కారాలతో పాటే ఏటా డిసెంబర్‌ 10న దీన్ని అందజేస్తారు. 1896లో అదే రోజున నోబెల్‌ మరణించారు. 2025లో ఈ బహుమతి జోయెల్‌ మోకిర్‌, ఫిలిప్‌ అఘియోన్‌, పీటర్‌ హోవిట్‌లకు లభించింది. సాంకేతిక పురోగతి, నూతన ఆవిష్కరణలు దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి ఎలా దోహదపడతాయో వివరించినందుకు వారిని ఎంపిక చేశారు.

ఆసుపత్రుల దోపిడీపై కేంద్రం కొరడా.. రాష్ట్రాలకు ఆదేశాలు

దేశవ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులు, క్లినికల్‌ ఎస్టాబ్లిష్‌మెంట్లు తమ వద్ద అందించే వైద్య సేవలకు వసూలు చేసే చార్జీలను అందరికీ స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. వైద్య సేవల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు రోగులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు కేంద్రం సోమవారం స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. ఆసుపత్రులలో చార్జీల ప్రదర్శనకు సంబంధించిన నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో సమీక్షించాలని, రోగులకు, వారి సహాయకులకు చార్జీల వివరాలు సులభంగా కనిపించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె తన లేఖలో కోరారు. చికిత్స ఖర్చులను పారదర్శకంగా ప్రదర్శించడం వల్ల రోగులు, వారి కుటుంబసభ్యులు వైద్యానికి అయ్యే వ్యయంపై ఒక అంచనాకు రాగలరని, తద్వారా ఆర్థికంగా ముందే ప్రణాళిక వేసుకోవడానికి వీలవుతుందని మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది. ఇది బిల్లింగ్‌ విషయంలో తలెత్తే వివాదాలను తగ్గించి, వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని పేర్కొంది. క్లినికల్‌ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌ (రిజిస్ట్రేషన్‌ అండ్‌ రెగ్యులేషన్‌) యాక్ట్‌ 2010, క్లినికల్‌ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌ (సెంట్రల్‌ గవర్నమెంట్‌) రూల్స్‌ 2012 ప్రకారం, ఈ చట్టం వర్తించే రాష్ట్రాల్లోని వైద్య సంస్థలు అందించే అన్ని సేవలు, సౌకర్యాల చార్జీలను తప్పనిసరిగా ప్రదర్శించాలి. ఈ వివరాలను ఇంగ్లీషుతో పాటు స్థానిక భాషలో కూడా అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఆరోగ్యం రాష్ట్రాల పరిధిలోని అంశం కాబట్టి, ఈ నిబంధనలను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి గుర్తు చేశారు. కేంద్ర చట్టం వర్తించని రాష్ట్రాలు కూడా తమ సొంత నిబంధనల ప్రకారం చార్జీల ప్రదర్శనను తప్పనిసరి చేయాలని సూచించారు. ఇదే సమయంలో భారత్‌లో చికిత్స కోసం వచ్చే విదేశీ రోగుల విషయంలోనూ పారదర్శకత పాటించాలని కేంద్రం కోరింది. మెడికల్‌ లేదా ఆయుష్‌ వీసాలపై వచ్చే వారికి అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రముఖంగా ప్రదర్శించేలా ఆసుపత్రులను ప్రోత్సహించాలని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. దీనివల్ల విదేశీ రోగులు సరైన నిర్ణయం తీసుకోవడానికి, ధరల విషయంలో ఫిర్యాదులు తగ్గించడానికి వీలవుతుందని, వైద్య రంగంలో భారత్‌ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

ట్యాంకర్‌పై డ్రోన్‌ దాడి.. ఇద్దరు భారత నావికులు మిస్సింగ్‌

ఒమన్‌ తీరంలోని సోహార్‌ యాంకరేజ్‌ వద్ద ఒక పెట్రో ట్యాంకర్‌పై డ్రోన్‌ దాడి జరిగింది. నిన్న చోటుచేసుకున్న ఈ ఘటనలో ఇద్దరు భారతీయ నావికులు గల్లంతయ్యారు. నికరాగ్వా జెండాతో ప్రయాణిస్తున్న 'ఎంటీ పెట్రో డాల్ఫిన్‌' అనే నౌకలో మొత్తం 11 మంది భారతీయ సిబ్బంది ఉండగా, వారిలో తొమ్మిది మందిని స్థానిక అధికారులు సురక్షితంగా రక్షించారు. గల్లంతైన మిగిలిన ఇద్దరి కోసం స్థానిక కోస్ట్‌ గార్డ్‌ బృందాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఈ ఘటనను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్‌ శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్‌ ధ్రువీకరించారు. ఒమన్‌ అధికారులతో తాము నిరంతరం సమన్వయం చేసుకుంటున్నామని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని ఆయన తెలిపారు. మస్కట్‌లోని భారత రాయబార కార్యాలయం కూడా స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతూ, సహాయక చర్యలను నిశితంగా పర్యవేక్షిస్తోందని ఆయన వెల్లడించారు. ఇటీవలి కాలంలో ఒమన్‌ సమీపంలో భారతీయ సిబ్బంది ఉన్న నౌకపై దాడి జరగడం ఇది రెండోసారి. అక్టోబర్‌ 6న హార్ముజ్‌ జలసంధిలో ప్రయాణిస్తున్న 'ఎంటీ ఆన్‌ పీస్‌' అనే ట్యాంకర్‌పై కూడా ఇటువంటి దాడే జరిగింది. ఆ నౌకలోని 19 మంది సిబ్బందిలో 17 మంది భారతీయులు కాగా, ఆ ఘటనలో 11 మంది భారతీయులు సహా మొత్తం 12 మంది గాయపడ్డారు. ఈ ప్రాంతంలో ఇలాంటి దాడులు పునరావృతం కావడంపై భారత్‌ గతంలోనే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

సౌదీపై దాడి: రంగంలోకి అమెరికా..

మరింత భీకరంగా యుద్ధం?

మధ్యప్రాచ్యంలో ఇప్పటికే రగులుతున్న యుద్ధాగ్ని మరింత విస్తరించే ప్రమాదం కనిపిస్తోంది. సౌదీ అరేబియాపై హూతీల దాడులు.. యెమెన్‌లో సౌదీ మద్దతుతో జరుగుతున్న సైనిక చర్యలు.. అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగే అవకాశాలు.. ఈ పరిణామాలన్నీ ప్రాంతీయ సంక్షోభాన్ని మరో స్థాయికి తీసుకెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. సౌదీపై దాడులతో మొదలైన తాజా ఉద్రిక్తత.. అమెరికా, టర్కీ, పాకిస్థాన్‌లనూ ఈ ఘర్షణలోకి లాగుతుందా? అన్న ఆందోళనలు పెరుగుతున్నాయి. సౌదీ రాజధాని రియాద్‌లోని ప్రధాన విమానాశ్రయంపై శనివారం జరిగిన దాడిలో 12 మంది మరణించగా, దాదాపు 300కు పైగా మంది గాయపడ్డారు. ఆదివారం మరో దాడిలో ఒకరు మరణించగా, 11 మంది గాయపడ్డారు. ఈ దాడులకు తామే బాధ్యులమని హూతీలు ప్రకటించారు. యెమెన్‌ రాజధాని సనాపై సౌదీ దాడులకు ప్రతిస్పందనగానే వీటిని చేపట్టినట్లు పేర్కొన్నారు. యెమెన్‌లో కీలక ప్రాంతాలపై హూతీలు పట్టు సాధించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఎర్ర సముద్రం దక్షిణ ద్వారం వద్ద ఉన్న 'బాబ్‌ అల్‌ మండెబ్‌' జలసంధి సమీపంలో హూతీలు భూభాగాలను ఆక్రమించారు. ప్రపంచ వాణిజ్య నౌకాయానానికి ఈ మార్గం అత్యంత కీలకం. దీంతో యెమెన్‌ ప్రభుత్వ దళాలు ఎదురుదాడి ప్రారంభించాయి. వాటికి సౌదీ యుద్ధవిమానాలు మద్దతిస్తున్నాయి. హూతీల అధీనంలోని మొఖా ఓడరేవును తిరిగి స్వాధీనం చేసుకున్నామని సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో హూతీలు సౌదీపై దాడులను తీవ్రతరం చేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

అమెరికా రంగంలోకి దిగుతుందా?

సౌదీపై దాడుల్లో ఓ అమెరికా పౌరుడు మరణించడంతో అధ్యక్షుడు డొనాల్డ్‌ ట్రంప్‌పై ఒత్తిడి పెరుగుతోంది. హూతీలపై అమెరికా దాడులు చేపడుతుందా? అని ప్రశ్నించగా.. ఆ అవకాశాన్ని పరిశీలిస్తామని ట్రంప్‌ చెప్పారు. సౌదీకి ప్రత్యక్ష సైనిక సహాయం, గగనతల రక్షణ వ్యవస్థల బలోపేతం, నిఘా సమాచారాన్ని పంచుకోవడం వంటి చర్యలు అవసరమని అమెరికా నిఘా విభాగంలో పనిచేసిన విలియం ఉషర్‌ అభిప్రాయపడ్డారు. అయితే ఇరాన్‌తో ఉద్రిక్తతలు మరింత పెరగకుండా చూడాలన్నది వాషింగ్టన్‌ ముందున్న సవాలు.

టర్కీ, పాకిస్థాన్‌ పాత్ర కీలకం

సౌదీ అరేబియాతో ఆగస్టులో రక్షణ ఒప్పందం కుదుర్చుకున్న టర్కీ, పాకిస్థాన్‌లపైనా ఇప్పుడు దృష్టి పడింది. సౌదీ రక్షణకు సైనికులు లేదా ఆయుధాలను అందించే అవకాశాలపై ఈ దేశాలు సానుకూల సంకేతాలిచ్చాయి. అయితే హూతీలపై దాడుల్లో ప్రత్యక్షంగా పాల్గొనే విషయాన్ని టర్కీ తోసిపుచ్చింది. ఈ దేశాలు ఎంతవరకు సౌదీకి అండగా నిలుస్తాయన్నది కీలకంగా మారింది.

చమురు, వాణిజ్యంపై ప్రభావం

సౌదీపై దాడులతో విమానాశ్రయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. అంతర్జాతీయ విమానయాన సంస్థలు అప్రమత్తమయ్యాయి. రియాద్‌లో జరగాల్సిన కీలక వ్యాపార కార్యక్రమాలపైనా ప్రభావం పడుతోంది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్న సౌదీకి ఈ పరిణామాలు సవాలుగా మారాయి. మరోవైపు, హూతీల వద్ద ఇరాన్‌ రూపకల్పన చేసిన బాలిస్టిక్‌ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. చౌకగా తయారు చేయగల డ్రోన్లతో సుదూర దాడులు చేసే సామర్థ్యం ఆ ముఠాకు ఉండటం సౌదీకి పెద్ద సమస్యగా మారింది.

యుద్ధం విస్తరించే ప్రమాదం

హూతీల దాడులను అడ్డుకోవడం సౌదీకి అంత సులభం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో సౌదీ, అమెరికా దాడులను ఎదుర్కొన్నప్పటికీ ఆ ముఠా తన సామర్థ్యాలను నిలబెట్టుకుంది. ఇప్పుడు సౌదీ మరింత తీవ్రంగా స్పందిస్తే హూతీలు ప్రతిదాడులకు దిగే అవకాశం ఉంది. అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగితే ఘర్షణ మరింత విస్తరించవచ్చు. అదే జరిగితే యెమెన్‌కే పరిమితమైన పోరు.. మధ్యప్రాచ్యంలోని మరిన్ని దేశాలను ప్రభావితం చేసే సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది.

ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

*** లక్ష్మీ భావన డయా బెస్ట్ షుగర్ ఫ్రీ రైస్ స్టోర్ ప్రారంభం**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ సమీపంలోని యువరాజ్ జెంట్స్ షో రూమ్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ భావన డయా బెస్ట్ షుగర్ ఫ్రీ రైస్ స్టోర్ ను వారు ప్రారంభించారు. షుగర్ ఉన్నవారు తినడానికి అనుకూలమైన షుగర్ ఫ్రీ రైస్ ను అందుబాటులో తీసుకురావడం అభినందనీయమని అన్నారు.అనంతరం ప్రొప్రైటర్ రాచర్ల చిరంజీవి మాట్లాడుతూ షుగర్ ఫ్రీ రైస్ మధుమేహం ఉన్నవారికి రక్తంలోచక్కెర స్థాయిలను నియంత్రించేందుకు సహాయపడుతుందని అన్నారు.ఈ బియ్యాన్ని వినియోగించడం వల్ల బరువు నియంత్రణతో పాటు పోషకాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, రాచర్ల కమలాకర్, నాయకులు పోలగాని కృష్ణ, తండు శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ,రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, యాదగిరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలి

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన చేపట్టి పూర్తిచేయాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ తో వారి కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రోడ్ల విస్తరణ, సీఎంసీ లో విలీనమైన శివారు మున్సిపాలిటీలలో పారిశుద్ధ నిర్వహణ, అస్తవ్యస్తంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తాను ట్రాఫిక్ ఫ్రీ చౌరస్తాగా అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటైన సిఎంసి కార్పొరేషన్ లో విలీనమైన శివారు మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ, సివరెజ్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, ప్రణాళిక బద్ధంగా శివారు సర్కిల్ ల పరిధిలో మౌలిక వసతులను చేపట్టి కొంపల్లి, నిజాంపేట్, దుండిగల్ సర్కిల్ ల లోని అన్నీ ప్ర ప్రాంతాలను అభివృద్ధి పరచాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమీషనర్ శంకర్ సింగ్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. సోమవారం జీడిమెట్ల డివిజన్ వెస్ట్ ఎం.ఎన్.రెడ్డి నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అసంపూర్ణంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ విషయంపై కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, చీఫ్ అడ్వైసర్ రాముడు యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్రిష్ణ పటేల్, కోశాధికారి రాజు, కాలనీ యూత్ అధ్యక్షులు రాజు యాదవ్, కాలనీ వాసులు మురళి, బస్వరాజు, శేఖర్ గౌడ్, నర్సింహ, క్రిష్ణ, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

కల్లెం లో లయన్స్ ఇంటర్నేషనల్ ఉచిత కంటి వైద్య శిబిరం.

50 మందికి కంటి పరీక్షలు.. 20 మందికి ఉచిత శస్త్ర చికిత్సలు.



లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి: లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్, రీజన్6 జనగామ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న పది రోజుల ఉచిత కంటి వైద్య శిబిరాల్లో భాగంగా కల్లెం గ్రా మంలో శిబిరం నిర్వహించారు. ఈ సం దర్భంగా సుమారు 50 మంది గ్రామస్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారి లో 20 మందిని శస్త్రచికిత్సలకు అర్హు లుగా గుర్తించారు. వీరిని ఈ నెల బుధ వారం జనగామ లోని వైఎస్సార్ భవన్ కు రావాలని సూచించారు.అక్కడి నుం చి హనుమకొండలోని లయన్స్ కంటి ఆ సుపత్రికి తరలించి, తదుపరి వైద్య పరీ క్షలతో పాటు ఉచిత శస్త్రచికిత్సలు ని ర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నా రు. ఈ కార్యక్రమంలో విజన్ కరస్పాం డెంట్, కోఆర్డినేటర్ లయన్ కృష్ణారెడ్డి, రీజన్ చైర్మన్ లయన్ డాక్టర్ జైన రమే ష్, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ అని త పాల్గొన్నారు. గ్రామస్థులకు ఉచితం గా కంటి పరీక్షలు నిర్వహించి, అవసర మైన వారికి శస్త్రచికిత్సలు అందించేం దుకు కృషి చేస్తున్న లయన్స్ ఇంటర్నేష నల్ సేవలను గ్రామ ప్రజలు అభినందిం చారు.

శుభకార్యాలకు మనోరమ బ్యాంకెట్ హాళ్లు

నల్గొండ,ప్రజాస్ఫూర్తి:నల్గొండ పట్టణంలో హోటల్ మనోరమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు విశాలమైన బ్యాంకెట్ హాళ్లను స్థానిక మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నల్గొండ పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన సౌకర్యాలతో బ్యాంకెట్ హాళ్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వివాహాలు, నిశ్చితార్థాలు, పుట్టినరోజు వేడుకలు, ఇతర శుభకార్యాలకు అనువుగా రెండు విశాలమైన హాళ్లను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు.అతిథులకు రుచికరమైన ఆహారం, విశాలమైన పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వ్యాపార సంస్థలు వినియోగదారుల నమ్మకాన్ని పొందుతూ అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ, స్థానిక కార్పొరేటర్లు ఏదుల శ్రీధర్ రెడ్డి, గుమ్మల జానకి మోహన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, దోనాల నాగార్జున రెడ్డి, కత్తుల రాంబాబు, పాల్గొన్నారు.

మౌలిక వసతుల అభివృద్ధితో కాలనీల్లో మరింత మెరుగైన అభివృద్ధి

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.సోమవారం జీడిమెట్ల ఎం.ఎన్. రెడ్డి నగర్ ఫేజ్ 1 లో దాదాపు 6.70 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న త్రాగునీటి సరఫరా పైప్ లైన్ పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజీడిమెట్ల డివిజన్ లోని అన్నీ బస్తీల్లో గత పన్నండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ శివ ప్రసాద్, కాలనీ అధ్యక్షులు సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సంయుక్త సహాయ కార్యదర్శి పరమేశ్వర్ గౌడ్, కోశాధికారి కరుణాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి, విజయ్, కమిటీ సభ్యులు శివకుమార్, బాపి రెడ్డి, నాగేశ్వర్ రావు, కాశీనాథ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యరామ్, వినోద్ రెడ్డి, వెంకటేష్, ఎల్లా గౌడ్, కాలనీ వాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నా మంజ విక్రయదారులపై కేసులు నమోదు చేయాలి

*** సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజు**



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: చైనా మంజ విక్రయదారులపై కేసులు నమోదు చేయాలని సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజు అన్నారు. సూరారం చౌరస్తా లో చైనా మాంజతో గాలిపటం ఎగురవేస్తున్న ఇద్దరు యువకులను పట్టుకొని గుంజీలు తీయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజ వల్ల రోడ్డుపైన బైక్ పై వెళ్లేవారు గతంలో మెడ తెగి చనిపోయిన సందర్భం గతంలో ఒక మిలిటరీ ఉద్యోగి, ఒక కానిస్టేబుల్, పాదచారులు ప్రమాదానికి గురైన సంఘటనలు చూసామన్నారు. ఇటీవల జీడిమెట్లలో బిహార్ రాష్ట్రానికి చెందిన మనీషనే వ్యక్తితీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు, ఈ సమాచారాన్ని చదివిన వారు ఈ వీడియో చూసినవారు స్థానిక పోలీసులకు సమాచారాన్ని ఇచ్చి ఆ విక్రయించే వారిని చిరునామా చెప్పాలని దీనివల్ల మనం ఇతరుల ప్రాణాలు కాపాడిన వారం అవుతామన్నారు.రాష్ట్ర ప్రజలకు తెలియపరుస్తూ ఇట్టి విషయమై స్థానిక సర్పంచులు వార్డు మెంబర్లు కౌన్సిలర్లు మహిళా సంఘాలు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ ముదిరాజు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో డీసీఎం రాజు, అనిల్ ,అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలీ

*** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:మెదక్ మండలం రాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి, ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.రైతులకు నష్టాలు రాకుండా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని, స్వల్పకాలిక పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు తదితర పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టాన్ని కలిగించే అవకాశం ఉన్నందున స్వల్పకాలిక పంటలను సూక్ష్మ జలాలు లభ్యతకు అనుగుణంగా పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి రైతు తన ప్రాంతాల్లోని భూగర్భ జలాల పరిమితిని తెలుసుకున్న తర్వాతే పంటను ఎంపిక చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డివిజన్ ఏడిఏ అమీనా బి హెచ్ ఓ రచన, ఏఈఓ ప్రశాంత్,రాజ్ పల్లి మరియు వెంకటాపూర్ సర్పంచులు నారాయణ, యాదగిరిగౌడ్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కల్లెం లో లయన్స్ ఇంటర్నేషనల్ ఉచిత కంటి వైద్య శిబిరం

*** 50 మందికి కంటి పరీక్షలు.. 20 మందికి ఉచిత శస్త్ర చికిత్సలు..**



లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి: లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఎఫ్, రీజన్6 జనగామ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న పది రోజుల ఉచిత కంటి వైద్య శిబిరాల్లో భాగంగా కల్లెం గ్రా మంలో శిబిరం నిర్వహించారు. ఈ సం దర్భంగా సుమారు 50 మంది గ్రామస్థు లకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారి లో 20 మందిని శస్త్రచికిత్సలకు అర్హు లుగా గుర్తించారు. వీరిని ఈ నెల బుధ వారం జనగామ లోని వైఎస్సార్ భవన్ కు రావాలని సూచించారు.అక్కడి నుం చి హనుమకొండలోని లయన్స్ కంటి ఆ సుపత్రికి తరలించి, తదుపరి వైద్య పరీ క్షలతో పాటు ఉచిత శస్త్రచికిత్సలు ని ర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నా రు. ఈ కార్యక్రమంలో విజన్ కరస్పాం డెంట్, కోఆర్డినేటర్ లయన్ కృష్ణారెడ్డి, రీజన్ చైర్మన్ లయన్ డాక్టర్ జైన రమే ష్, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ అని త పాల్గొన్నారు. గ్రామస్థులకు ఉచితం గా కంటి పరీక్షలు నిర్వహించి, అవసర మైన వారికి శస్త్రచికిత్సలు అందించేం దుకు కృషి చేస్తున్న లయన్స్ ఇంటర్నేష నల్ సేవలను గ్రామ ప్రజలు అభినందిం చారు.

బస్తీ దావఖాన పైన రెండు ఫోర్లు వేయాలని డిసీకి వినతి



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: రంగారెడ్డినగర్ లోని బస్తీ దావఖాన పైన రెండు ఫోర్లు వేసి మొదటి ఫ్లోర్ మహిళల పొదుపు సంఘాల కొరకు రెండో ఫ్లోర్ పిల్లల స్పోర్ట్స్ , లైబ్రరీ కొరకు నిర్మాణం చేపట్టాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పరిశ వేణు చింతల్ సర్కిల్ డీసీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి నాయకులు లావణ్య చంద్రప్రకాష్ , లక్ష్మీ , వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు: ఎస్పీ రోహిత్ రాజు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జిల్లాలో అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ర్యాలీలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, పోలీస్ అమరవీరుల కుటుంబాల పరామర్శ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. పోలీసుల విధులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల భద్రతలో పోలీసుల పాత్రను ప్రజలకు వివరించడం జరుగుతుందని, పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో బహిరంగ ప్రదేశాల్లో అమరవీరుల త్యాగాలను వివరిస్తూ పాటల కార్యక్రమాలు నిర్వహించడం, ప్రధాన కూడళ్లలో అమరవీరుల సంస్మరణ బ్యానర్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. వ్యాసరచన, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలలలో పాల్గొనదలచిన వారు తమ ఫోటోలు, వీడియోలను అక్టోబర్ 24వ తేదీలోపు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న ఐటీ కోర్ విభాగంలోని ఐటీ కోర్ సీఐ రాముకు అందజేయాలని ఎస్పీ సూచించారు.

ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారంఢిల్లీలోని బారాఖంబా మెట్రో స్టేషన్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిధర్నాలో పాల్గొన్నారు.

కల్లెం చెరువులకు జలకళ.. మత్తడి దూకుతున్న చెరువులు.

*** ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవతో నిండిన చెరువులు.. మత్తడి వద్ద సర్పంచ్ ప్రత్యేక పూజలు.**



లింగాల ఘణపురం / జనగామ ప్రజా స్ఫూర్తి : నియోజకవర్గ ఎమ్మెల్యే కడి యం శ్రీహరి చొరవతో కాలువ ద్వారా చేరిన నీటితో కల్లెం గ్రామంలోని చెరువు లు నిండుకుండ లా మారి మత్తడి పో స్తుండటంతో గ్రా మంలో ఆనందం వెల్లి విరిసింది. చెరువులు జలకళను సంత రించుకోవడంతో గ్రామ సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి ఆధ్వర్యంలో మత్తడి వద్ద ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆరే సం పత్, ఇరిగేషన్ ఏ.ఈ, పీఏసీఎస్ చైర్మన్ ,ఏఎంసీ మాజీ డై రెక్టర్,జీడికల్ దేవస్థా నం చైర్మన్, గ్రామ దేవాలయాల పున ర్నిర్మాణ కమిటీ చైర్మన్, వార్డు సభ్యు లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, ప్రజలు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సొంత ఊరిపై మమకారం చాటుకున్న నాయకుడు

దుర్గమ్మకు పట్టు చీరలతో మొక్కు

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:దుర్గామాత సేవలో కేసముద్రం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ తన సేవా గుణాన్ని చాటుకున్నారు.అమ్మవారికి 10 పట్టు చీరలు, భారీ గజమాల, నైవేద్యాల సమర్పణ ధన్నసరిశ్రీదుర్గామాత ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని మాత అమ్మవారికి 10 పట్టు చీరలు, భారీ గజమాల, నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.చిన్నతనంలో ఆడుతూ,పాడుతూ పెరిగిన స్వగ్రామంపై తనకున్న మమకారాన్ని సమ్మయ్య గౌడ్ చాటుకున్నారు. జన్మభూమిలో గ్రామదేవతకు సేవ చేసుకునే అవకాశం లభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.



అమ్మవారి పూజకు విచ్చేసిన భక్తులతో, పెద్దలతో తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో తను ఆడి, పాడి పెరిగిన గ్రామానికి తనవంతు సహాయం తను బ్రతికినంత కాలం ఉంటుందని హామీ ఇచ్చారు. 10 రోజుల పాటు అమ్మవారికి పట్టు వస్త్రాలు పెట్టి సేవ చేసే గొప్ప అవకాశం కల్పించిన కౌన్సిలర్ దారావత్ కిషోర్ కి, కమిటీ అధ్యక్షులు సురేష్, ప్రతి కమిటీ బాధ్యుడికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ధారావత్ కిషోర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్, డైరెక్టర్ చి. యాదగిరి, ఉత్సవ కమిటీ సభ్యులు వేం అజిత్ రెడ్డి, వేం దిలీప్ రెడ్డి, అనుమునగంటి రాజు,కొసని శ్రీధర్ రెడ్డి, మర్రి నర్సింహా రెడ్డి, గోపాల మల్లారెడ్డి,పింగిలి మలయ్య,గాంతి మోహన్ రెడ్డి,గోపాల మన్మధ రెడ్డి, చింతనూర్ వెంకన్న, బంధరపు వెంకన్న, డా. వేణు గౌడ్, కొండా పాపారావు, కొండేటి సన్నీ, రేసు వెంకటేశ్వర్లు, కటకం శంకర్ లింగం, శీలం మునేష్, వేమూనూరి శ్రీను, గోపాల తిలక్, ఏనుగుల సుధీష్, రేసు సాయి, దుద్దిమెట్ల రాజు, గ్రామ ఆడపడుచులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

శుభకార్యాలకు మనోరమ బ్యాంకెట్ హాళ్లు



నల్గొండ,ప్రజాస్ఫూర్తి:నల్గొండ పట్టణంలో హోటల్ మనోరమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు విశాలమైన బ్యాంకెట్ హాళ్లను స్థానిక మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నల్గొండ పట్టణ ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన సౌకర్యాలతో బ్యాంకెట్ హాళ్లను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. వివాహాలు, నిశ్చితార్థాలు, పుట్టినరోజు వేడుకలు, ఇతర శుభకార్యాలకు అనువుగా రెండు విశాలమైన హాళ్లను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమన్నారు.అతిథులకు రుచికరమైన ఆహారం, విశాలమైన పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వ్యాపార సంస్థలు వినియోగదారుల నమ్మకాన్ని పొందుతూ అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అలీ, స్థానిక కార్పొరేటర్లు ఏదుల శ్రీధర్ రెడ్డి, గుమ్మల జానకి మోహన్ రెడ్డి, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, దోనాల నాగార్జున రెడ్డి, కత్తుల రాంబాబు, పాల్గొన్నారు.

డైమండ్ జువెల్లర్స్ నందు దసరా సందర్భంగా డైమండ్ మేళా



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట జాతీయ రహదారి సర్వీస్ రోడ్ లో ఉన్న డైమండ్ జ్యువెలర్స్ నందు జరుగుతున్న డైమండ్స్ మేళాలో సోమవారం నాడు సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డైమండ్ జ్యువెలర్స్ నందు దసరా పండుగ సందర్భంగా ఇస్తున్న ప్రత్యేక డిస్కౌంట్లతో ప్రత్యేక ఆభరణాలు స్టాక్ వచ్చిందని కాబట్టి ఈ అవకాశాన్ని కష్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ సందర్భంగా డైమండ్ జువెల్లర్స్ నిర్వాహకులు తెల్ల పురుషోత్తం, పొలిశెట్టి శ్రీనివాస్ లు మాట్లాడుతూ దసరా సందర్భంగా రెండు రోజుల పాటు డైమండ్స్ మేళా నిర్వహించామని ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించిందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్ పాల్గొన్నారు.

పాలేరు నియోజకవర్గం లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన



ప్రజాస్ఫూర్తి,ఖమ్మం జిల్లా:పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు పలు మండలాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవాలు చేశారు..

త్రిశక్తి ఆలయంలో ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు



వలిగొండ ,ప్రజాస్ఫూర్తి:దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అయిన సోమవారం అమ్మవార్లను గాయత్రి దేవి అలంకార రూపంలో త్రిశక్తి క్షేత్రంలో మహాకాళి, మహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకము సాయంత్రం చతుశష్టి పూజ, పల్లకి సేవ నిర్వహించారు. గాయత్రి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో బిన్నారి గోపాలకృష్ణ, కమలాకర శర్మ, అనురాధ, మనోహరి, శ్రీనివాస గుప్తా, పూజారులు దత్తాత్రేయ శర్మ,ఇంకా భక్తులు పాల్గొన్నారు

రఘునాథపల్లి ఎస్ఐగా ఎం. భరత్ బాధ్యతల స్వీకరణ

*** శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం: ఎస్ఐ భరత్**



రఘునాథపల్లి:
రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా ఎం. భరత్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గతంలో ఎస్ఐగా పనిచేసిన నరేష్ యాదవ్ వేలేరుకు బదిలీ కాగా, జనగామ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించిన భరత్ రఘునాథపల్లికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ భరత్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి



ప్రజాస్ఫూర్తి, ఆదిలాబాద్ జిల్లా :ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి తదితర అంశాలపై కలెక్టరేట్ స్థాయిలో 42, మండల స్థాయిలో 47 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఇతర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకున్న చర్యలను నిర్ణీత గడువులోగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్. ఎస్. చిత్రు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఈవీఎం గోదాంలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ



ప్రజాస్ఫూర్తి,భైంసా: నిర్మల్ కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం నెలవారీ తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేసి, సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక వ్యవస్థల సన్నద్ధతను సమీక్షించారు.ఈవీఎం గోదాం వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు నిరంతరం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. పోలీసు సిబ్బంది సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన పరికరాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా చూడాలని సూచించారు. ఈ తనిఖీలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డీపీఆర్వో ఇ. విష్ణువర్ధన్, తహసీల్దార్ రాజు, అధికారులు స్వాతి, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు!

*** 30 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి:ప్రజావాణికి వచ్చే అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆసిఫాబాద్ మండలం తుంపెల్లికి చెందిన షేక్ జావిద్ ఓ పథకం కింద ప్రయోజనం మంజూరు చేయాలని కోరారు. చింతలమానేపల్లి మండలం బాబాసాగర్‌కు చెందిన బొబ్రగడే మచిందర్ బూరుగూడలోని బీఈడీ కళాశాలలో చదువు పూర్తి చేసినందున టీసీ ఇప్పించాలని అర్జీ ఇచ్చారు.కెరమెరి మండలం చౌపన్‌గూడకు చెందిన ఆత్రం రాము కె.ఫారం జారీ చేయాలని కోరారు. వాంకిడి మండలం తేజాపూర్‌కు చెందిన వైరగడే వెంకటేష్ ప్రధానమంత్రి స్వయం ఉపాధి పథకం కింద డెయిరీ ఫారం నిర్మాణానికి గ్రామపంచాయతీ నుంచి ఎన్‌వోసీ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. కౌటాల మండలం ముత్యంపేటకు చెందిన అల్లూరి చైతన్య దివ్యాంగ పింఛను మంజూరు చేయాలని కోరారు. సిర్పూర్(టి) మండలం లక్ష్మీపూర్‌కు చెందిన సాన తిరుపతి తన భూమి పట్టాను ఇతరులు అక్రమంగా మార్చుకున్నారని, సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు.ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరైన 30 మంది జిల్లా అధికారులకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రతి ప్రభుత్వ శాఖ జిల్లా అధికారి తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. సరైన సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహించే వీడీసీలపై చర్యలు తప్పవు



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : ఆదిలాబాద్ సబ్ డివిజన్ పరిధిలో వీడీసీలు చట్టపరిధిలోనే పనిచేయాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అనధికార అనుమతులు ఇస్తూ వాటిని ప్రోత్సహిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి హెచ్చరించారు. గత ఏడాది కాలంగా ఆదిలాబాద్ సబ్ డివిజన్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి 13 కేసులు నమోదు చేసి, 47 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వీడీసీలు బెల్ట్ షాపుల నిర్వహణకు, ఇసుక అక్రమ రవాణాకు, లైసెన్స్ లేని కల్లు దుకాణాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అనధికార అనుమతులు ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల సంక్షేమానికి సహకరించాల్సిన కమిటీలు చట్టవ్యతిరేక కార్యకలాపాలను ప్రోత్సహించడం సరికాదని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరిధిలో సంబంధిత పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి అండగా నిలిచినా, అక్రమ కార్యకలాపాలకు అనుమతులు ఇచ్చినా, వాటిలో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా భాగస్వాములైనా బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి కోరారు.

శిశు గృహంలో ఉద్యోగావకాశాలు.. 6 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

అక్టోబర్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ..



జనగామ, ప్రజాస్ఫూర్తి : బాలికల ప్రభు త్వ శిశు గృహంలో మిషన్ వాత్సల్య పథకం కింద అవుట్‌సోర్సింగ్ ప్రాతిపది కన ఆరు పోస్టుల భర్తీకి మహిళా అభ్య ర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.కౌన్సిలర్, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్, స్టోర్ కీపర్ కమ్ అకౌంటెంట్, పారామెడికల్ సిబ్బంది, అటెండర్, సేవి క పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ నె ల 13 నుంచి 15వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఐడీఓసీలో దరఖాస్తులు సమర్పించాలి. ఈ నెల 17న ఉదయం 10 గంటలకు రాత పరీక్ష, అనంతరం మౌఖిక పరీక్ష నిర్వహిస్తారు. విద్యార్హత లు, ఇతర వివరాలకు జిల్లా అధికారిక వెబ్‌సైట్ https://jangaon.telanga na.gov.in ను సందర్శించాలని కలెక్టర్ సూచించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో శైలేష్‌కు రజత పతకం

*** కొత్తగూడెం క్రీడాకారుడి ప్రతిభకు గుర్తింపు.. ఎస్పీ చేతుల మీదుగా సత్కారం**



ప్రజాస్ఫూర్తి,భద్రాద్రికొత్తగూడెం:12వతెలంగాణరాష్ట్రసబ్‌జూనియర్ అథ్లెటిక్స్ మీట్-2026లో కొత్తగూడెంకు చెందిన బి. శైలేష్ సత్తా చాటాడు. అండర్-12 బాలుర కిడ్స్ జావెలిన్ త్రో విభాగంలో 37.44 మీటర్ల దూరం విసిరి రజత పతకాన్ని సాధించాడు. ఆసిఫాబాద్‌లోని టి.డబ్ల్యూ. మోడల్ స్కూల్ (గర్ల్స్) వేదికగా నిర్వహించిన ఈ పోటీల్లో రెండో స్థానాన్నికైవసం చేసుకుని జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శైలేష్‌కు స్వయంగా పతకాన్ని అందించి సత్కరించారు. జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామ రెడ్డి, అంతర్జాతీయ అథ్లెటిక్స్ కోచ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహీధర్, పల్లె పల్లెకు ఆటా నిర్వాహకులు శైలేష్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.శైలేష్ సాధించిన విజయంపై కోచ్‌లు డి. మల్లికార్జున రావు, ఎస్.కె. రియాజ్ పాషా హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుడి కృషి, క్రమశిక్షణ, నిరంతర సాధన ఈ విజయానికి పునాదులని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో రజత పతకం సాధించడం గర్వకారణమని తెలిపారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి



ప్రజాస్ఫూర్తి,సూర్యాపేట:వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాదీ అమృత తుల్య కేఫ్ ప్రాంచైజ్ ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జ్యోతి శ్రీవిద్య కరుణాకర్, నిమ్మల కీర్తి లవణ్ గౌడ్, గుణగంటి హేమ సతీష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, నిర్వాహకులు ఉపేందర్ రజిత, అనంతుల ప్రకాష్, దామోదర్, ఉదయ్, శ్రీను, పురుషోత్తం, లింగయ్య, వెంకటమధు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాలను కాంక్షించేదిగా ఫోర్త్ ఎస్టేట్ ఉండాలి

*** రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ : ప్రజా ప్రయోజనాలను కాంక్షించేదిగా ఫోర్త్ ఎస్టేట్ ఉండాలని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ పరిధిలోని జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సోషల్ మీడియా పై సోమవారం నాగార్జునసాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఒకరోజు వర్క్ షాప్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ జర్నలిజం ప్రజల పక్షాన, ప్రజల మనోభావాలను, ప్రజల ప్రయోజనాలను కాంచించేదిగా ఉండాలన్నారు. ప్రజా ప్రయోజనాలను పరిరక్షించే వ్యవస్థ పత్రిక వ్యవస్థని,జర్నలిస్టులు సమాజ సేవకు అంకితం కావాలని, ప్రజలకు సమాచారాన్ని తెలియజేయడం, చైతన్యం చేయడం మీడియా బాధ్యత అని అన్నారు. ప్రజల మనోభావాలను ప్రతిబింబించ లేనప్పుడు ప్రజలకు మీడియాపై నమ్మకం పోతుందన్నారు. సమాజంలో శాసన, కార్యనిర్వాహక,న్యాయవ్యవస్థల తర్వాత స్థానం జర్నలిజానిదేనని, ఆ స్థానాన్ని జర్నలిస్టులు నిలబెట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిస్టుల చట్టాలు, పత్రికలు,యాజమాన్యం సంబంధాలు,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా,సోషల్ మీడియా,డిజిటల్ మీడియా ల వ్యత్యాసాలు, జర్నలిజం చట్టాలు, మార్గ దర్శక సూత్రాలు, తదితర వివరాలను జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఫాక్ట్ చెక్కర్,ఏ ఐ ట్రైనర్ సత్యప్రియ శిక్షణ ఇవ్వగా, సామాజిక మాధ్యమాలపై ముద్దం నరసింహస్వామి శిక్షణ ఇచ్చారు.రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, నల్గొండ జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జర్నలిస్టుల జిల్లా సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ఓ ఎస్ డి .రహమాన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, మీడియా అకాడమీ పిఆర్ఓ శైలేశ్వర్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ,నందికొండ, దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలు జర్నలిస్టులు మీడియా అకాడమీ చైర్మన్ ను శాలువాలు,పూలబోకేలతో సన్మానించారు.

నంద తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

*** గ్రామ సర్పంచ్ మాలోత్ బలరాం**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :చుంచుపల్లి మండల పరిధిలోని నందా తండా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ మాలోత్ బలరాం సోమవారం నాడు గ్రామ పెద్దలు , పంచాయితీ పాలకమండలి సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆయన అంటూ. రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకల్లో మెరుగైన సౌకర్యం కలగడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలుగుతాయన్నారు . గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని , సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్న మంగమ్మ , వివిధ వార్డ్ మెంబర్స్ , గ్రామ కార్యదర్శి హారిక , గ్రామ పెద్దలు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పత్తిపాక వార్డులో అభివృద్ధికి బాటలు



మహబూబాబాద్,
ప్రజాస్ఫూర్తి : 20వ వార్డు పత్తిపాక బజారులో రూ. 64 లక్షలతో నూతన సీసీ రోడ్ల పనులను మున్సిపల్ చైర్ పర్సన్ గూగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని, ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని ఆమె తెలిపారు.స్థానిక నాయకుడు హతీరాం నాయక్ ఓడినా వార్డు కోసం కృషి చేస్తున్నారని, మాయమాటలు నమ్మకుండా అందుబాటులో ఉండే నాయకుడిని కాపాడుకోవాలని కోరారు. గెలుపోటములు సహజమని, ప్రజల వెంటే ఉంటానని హతీరాం నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం.వినోద్ కుమార్, కౌన్సిలర్ బానోత్ భాస్కర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్,డీఈ ఉపేందర్,తాళ్లపెల్లి అజయ్,కృష్ణ, శ్యామ్,తిరుమలేష్, లాలయ్య, మహేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం

*** వ్యక్తిపై కేసు నమోదు, అరెస్ట్ రిమాండ్**



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగి నుంచి డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిపై తలమడుగు పోలీసులు కేసు నమోదు చేశారు.వివరాల్లోకి వెళితే.. తలమడుగు ఎస్సై రాధిక వివరాల ప్రకారం... నిజామాబాద్ జిల్లా ముప్కల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన తోకల శివకిరణ్ తన తండ్రికి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో హెర్నియా ఆపరేషన్ చేయించే సమయంలో భరంపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీక్ పరిచయమయ్యాడు. తాను కలెక్టరేట్‌లో పనిచేస్తున్నానని, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించగలనని నమ్మబలికాడు. ఫిర్యాదిదారుడు బీకామ్ చదివినట్లు తెలుసుకొని, వైద్య ఆరోగ్య శాఖలో డ్రగ్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చాడు.ఈ క్రమంలో ఉద్యోగం ఇప్పించేందుకు ప్రాసెసింగ్ ఖర్చులు, ఉన్నతాధికారులకు చెల్లింపుల పేరుతో రూ.80,000 డిమాండ్ చేశాడు. అతని మాటలు నమ్మిన శివకిరణ్ భరంపూర్ గ్రామానికి వెళ్లి రూ.27,000 నగదుగా చెల్లించగా, మరో రూ.3,000ను రఫీక్ సూచన మేరకు ప్రశాంత్ అనే వ్యక్తికి ఫోన్‌పే ద్వారా పంపించాడు.మొత్తం రూ.30,000 చెల్లించినప్పటికీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో పాటు, డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా స్పందించకుండా ఫిర్యాదిదారుడి ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశాడు.దీంతో బాధితుడు తలమడుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని పోలీసులు సూచించారు.నిందితుడిని అరెస్టు చేసే రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు.

సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లాకు ద్వితీయ స్థానం



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అండర్ 13 బాలికల సాఫ్ట్ బాల్ జట్టు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి ద్వితీయ స్థానం సాధించింది.నిజామాబాద్‌లో అక్టోబర్ 11, 12 తేదీల్లో నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్ర అండర్ 13 బాలికల మినీ సబ్ జూనియర్ అంతర్‌జిల్లాల సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా జట్టు రన్నరప్‌గా నిలిచి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.ఈ పోటీల్లో బాలికలు పట్టుదల, క్రీడా స్ఫూర్తి, సమష్టి కృషితో అద్భుత ప్రతిభ కనబరిచారు.క్రీడాకారిణుల కఠోర శ్రమతో పాటు భద్రాద్రి కొత్తగూడెం కోచ్ పొన్నవల పృథ్వీరాజ్ శిక్షణ, జట్టు సమన్వయం ఈ విజయానికి దోహదపడ్డాయి . బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించడంపై తెలంగాణ సాఫ్ట్‌బాల్ కార్యదర్శి కె. నవీన్ కుమార్, భారత సాఫ్ట్‌బాల్ జాయింట్ సెక్రటరీ కె. శోభన్‌బాబు, నిజామాబాద్ సాఫ్ట్‌బాల్ కార్యదర్శి గంగామోహన్ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా జట్టు సాధించిన ఈ విజయం ఇతర క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ అభినందించారు.అలాగే జిల్లా కోచ్ పొన్నాల పృథ్వీరాజ్ క్రీడాకారిణులకు శిక్షణ అందించి జట్టు విజయానికి కృషి చేయటం పట్ల పలువురు ఆయనను అభినందించారు.

చేతికొచ్చే పంటపై రోడ్డు కత్తి...మరో 20 రోజులు ఆగలేరా సార్..!

*** రోడ్డు కోసం తమ పంటను నాశనం చేయవద్దు.. కనీసం నెల రోజుల గడువు ఇవ్వండి**

*** కౌలు రైతు దంపతుల ఆవేదన చేతికొచ్చే వరి పంటను నాశనం చేస్తారా?**



ప్రజా స్ఫూర్తి ,కూసుమంచి:ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే వేళ.. ఆ రైతు కళ్లలో ఆనందం కనిపించాలి. అప్పులు తీర్చుకోవచ్చనే ఆశ చిగురించాలి. కానీ, నేలపట్ల గ్రామంలో ఓ కౌలు రైతు దంపతులకు మాత్రం కన్నీళ్లే మిగిలే పరిస్థితి ఎదురైంది. మరో 20 రోజుల్లో కోతకు రావాల్సిన వరి పంట మధ్య నుంచి రోడ్డు వేయాలనే ప్రయత్నం తమ బతుకులను బుగ్గిపాలు చేస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు కోసం తమ పంటను నాశనం చేయొద్దని.. కనీసం నెల రోజుల గడువు ఇవ్వాలని అధికారులను చేతులు జోడించి వేడుకుంటున్నారు.

*** అప్పులు తెచ్చి సాగు.. చేతికొచ్చే వేళ కష్టం!**

కూసుమంచి మండలం నేలపట్ల రెవెన్యూ పరిధిలోని అయోధ్య, దండాల అచ్చమ్మకు చెందిన భూమిని మాధాపురం గ్రామానికి చెందిన వెంకట్రెడ్డి దంపతులు కౌలుకు తీసుకుని వరి సాగు చేశారు. సుమారు రెండు నెలల క్రితం అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. ఎరువులు, పురుగుమందులు, ఇతర వ్యవసాయ ఖర్చుల కోసం నానా తిప్పలు పడ్డారు. ఎండనక, వాననక కష్టపడి పంటను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ఇప్పుడు పంట మరో 20 రోజుల్లో చేతికొచ్చే దశకు చేరుకుంది. ఇంతలోనే రోడ్డు నిర్మాణం రూపంలో తమకు కొత్త కష్టం వచ్చిపడిందని దంపతులు వాపోతున్నారు.

*** పాలం మధ్య నుంచే రోడ్డు వేయాలంటూ ఒత్తిడి?**

నేలపట్ల నుంచి మాధాపురం వెళ్లే ప్రధాన రహదారి నుంచి కొత్త చెరువు వరకు సుమారు రూ.2.75 లక్షల వ్యయంతో కొత్త రోడ్డు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. అయితే, తమ పొలం మధ్య నుంచే రోడ్డు వేయాలని అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు, కాంట్రాక్టర్ గత వారం రోజులుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెంకట్రెడ్డి దంపతులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల చేతికొచ్చే దశలో ఉన్న వరి పంట దెబ్బతినడంతో పాటు తాము పెట్టిన పెట్టుబడి మొత్తం వృథా అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

*** 'పంట పోతే అప్పులు ఎలా తీర్చాలి?'**

సొంత భూమి లేకపోవడంతో కౌలుకు తీసుకున్న పొలమే తమ జీవనాధారమని దంపతులు కన్నీరుమున్నీరవుతున్నారు. పంట చేతికొస్తే వచ్చిన ఆదాయంతో అప్పులు తీర్చుకోవచ్చని ఆశపడ్డామని, ఇప్పుడు పంట నాశనమైతే కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో కూడా అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు మేత, కుటుంబానికి తిండి గింజలు సమకూర్చుకోవడం కూడా కష్టమవుతుందని చెబుతున్నారు. అప్పులు తెచ్చి పంట సాగు చేశాం. మరో 20 రోజులు ఆగితే పంట చేతికొస్తుంది. ఇప్పుడు పొలం మధ్యలో రోడ్డు వేస్తే మా బతుకులు ఏమైపోవాలి? అప్పులు ఎలా తీర్చాలి? మాకు సొంత భూములు లేవు. కౌలు వ్యవసాయమే ఆధారం. పంట పోతే మాకు బతుకే భారమవుతుంది" అంటూ దంపతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

*** నెల రోజుల గడువిస్తే సహకరిస్తాం!**

రోడ్డు నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని,పంట చేతికొచ్చే వరకు సమయం ఇవ్వాలని దంపతులు కోరుతున్నారు. మరో నెల రోజుల గడువు ఇస్తే పంట కోసుకున్న తర్వాత రోడ్డు నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని చెబుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కూసుమంచి మండల అధికారులు దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

*** అభివృద్ధి అవసరమే.. రైతు కన్నీరు తుడవడం అంతకంటే ముఖ్యం!**

గ్రామాలకు రహదారులు అవసరం. ప్రజల రాకపోకలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం కూడా అంతే ముఖ్యం. అయితే, చేతికొచ్చే దశలో ఉన్న పంటను కాపాడేందుకు కొంత సమయం ఇవ్వడం సాధ్యం కాదా? అనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది. రోడ్డు నిర్మాణంతో ప్రజలకు ప్రయోజనం కలగాలి కానీ, అప్పులు చేసి పంట పండించిన రైతు కుటుంబం రోడ్డున పడే పరిస్థితి రాకూడదని స్థానిక రైతులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పంట నష్టపోకుండా ప్రత్యామ్నాయ మార్గం లేదా తగిన గడువుపై నిర్ణయం తీసుకోవాలని కౌలు రైతు దంపతులు వేడుకుంటున్నారు. వారి కన్నీటి వేడుకోలుపై ప్రజాప్రతినిధులు, అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

ఏలినో ప్రభావంతో తాగునీటి సమస్యలు ఏర్పడతాయి

*** సమస్యలు ఉత్పన్నం కాకుండా నీటిని పొదుపుగా వాడుకోవాలి**

*** సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి**




హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి :ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసినందున, ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి అన్నారు. సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాదు నుంచి పలువురు ఉన్నతాధికారులతో కలిసి రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల్లోని రైతు వేదికల్లో పాల్గొన్న సంబంధిత శాఖల అధికారులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ సీజన్లో ఎట్టి పరిస్థితుల్లో రైతులు వరి సాగు చేయవద్దన్నారు. బిందు సేద్యంతో పామ్ తోటలు,కూరగాయలు పంటి స్వల్పకాలిక పంటలను సాగు చేయవచ్చన్నారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, బోర్వెల్స్ రీఛార్జ్, తదితర పనులను చేపట్టి జలవనరులను కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో 315 మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉందని, ప్రభుత్వం త్వరలోనే కరువు మండలాలను ప్రకటిస్తుందన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి తాగునీటి సమస్యలు ఉత్పన్నమవ్వకుండా నీటిని పొదుపుగా వాడాలని సూచించారు.వ్యవసాయానికి విద్యుత్ సరఫరాపై సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు గ్రౌండ్ లెవెల్ నివేదికలను అందజేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. హుస్నాబాద్ రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ కే.హైమావతి వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను తిలకించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలను అనుసరించి రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని తెలిపారు.

కలం కవాతు రచయిత కట్టెల లింగస్వామి కి ఘన సన్మానం

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చౌటుప్పల్ కోర్టు ఆవరణలో చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలం కవాతు పుస్తక రచయిత కట్టెల లింగస్వామిని సోమవారం ఘనంగా సన్మానించారు.తెలంగాణ ఉద్యమకారుడు, రచయిత కట్టెల లింగస్వామి కలం కవాతు పుస్తక రచన ద్వారా సామాజిక సమస్యలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ, ప్రజలను చైతన్య పరుస్తున్నారు. అనేక సామాజిక ఉద్యమాల్లో ముందుండే కట్టెల లింగస్వామి మున్ముందు గొప్ప గొప్ప కవితలు ఆవిష్కరించాలని బార్ అసోసియేషన్ సభ్యులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరు పరమేష్, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పిట్టల భిక్షమయ్య, జాయింట్ సెక్రెటరీ మక్తాల నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పిల్లలమర్రి కిరణ్, జ్యోతి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకటాచలపతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎస్ ఆర్ భిక్షపతి, బడుగు శ్రీకాంత్, చామట్ల జంగయ్య, పాల పరమేశ్, జక్కర్తి శేఖర్, జిల్లా రమేష్, పిట్టల భరత్, శ్రీకాంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మచారిని రూపంలో జ్ఞాన సరస్వతి దేవి..



ప్రజాస్ఫూర్తి, బైంసా:దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో శారదీయ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన సోమవారం అమ్మవారు బ్రహ్మచారిణి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతోంది. ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజామున నాలుగు గంటలకు బాలాలయంలో అమ్మవారికి ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక అభిషేకం నిర్వహించి మహా హారతి సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు.నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం నాందేడ్‌కు చెందిన జగదీశ్ మహారాజ్ గాడిపుర శిష్యుల ఆధ్వర్యంలో అన్నదాన చేశారు.

స్ట్రీట్ వెండర్ల తరలింపు నిలిపివేయాలి

: సుంచు విజేందర్

జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని స్ట్రీట్ వెండర్లను వేరే ప్రాంతాలకు తర లించే ప్రక్రియను నిలిపివేయాలని, చిరు వ్యాపారులపై మున్సిపల్ అధికారుల వేధింపులు ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి, స్ట్రీట్ వెండర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు సుంచు విజేందర్ డి మాండ్ చేశారు. సోమవారం సీఐటీ యూ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్ట్రీట్ వెండర్స్ చట్టం-2014 ప్రకారం హాకర్స్ జోన్లు ఏ ర్పాటు చేసి, గుర్తింపు కార్డులు, రుణ స దుపాయాలు కల్పించాలని కోరారు. అ భివృద్ధి పేరుతో పండ్లు, కూరగాయలు, ఇతర వస్తువులు విక్రయిస్తూ జీవనం సాగించే చిరు వ్యాపారులను ఇబ్బందు లకు గురిచేయడం సరికాదన్నారు. వ్యా పారులను తరలించే ముందు సర్వే ని ర్వహించి, వెండింగ్ సర్టిఫికెట్లు జారీ చే సి, టౌన్ వెండింగ్ కమిటీలో చర్చించిన అనంతరం వారి జీవనోపాధికి నష్టం క లగకుండా చర్యలు తీసుకోవాలని సూ చించారు. రహదారులు, ఫుట్‌పాత్‌ల ఆక్రమ ణల పై చర్యలు తీసుకునేటప్పుడు అం దరికీ ఒకే విధమైన నిబంధనలు అమ లు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో తోపుడు బండ్ల చిరు వ్యాపా రుల సంక్షేమ సంఘం కార్యదర్శి బండా ర్ శంకర్, ఉపాధ్యక్షుడు మల్లేష్, మధు, షర్బుద్దీన్,సిద్ధులు, సహాయ కార్యదర్శు లు గాదెపాక దానమ్మ, లక్ష్మి, నరసమ్మ, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పాటిల్



ప్రజాస్ఫూర్తి,ఖైసా:సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పాటిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లాలోని బాసర రైల్వే స్టేషన్‌లో రైల్వే గూడ్స్ రేక్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సదుపాయం అందుబాటులోకి వస్తే రైతులు, వ్యాపారులు, స్థానిక ప్రజలకు సరుకు రవాణాలో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు.బాసర రైల్వే స్టేషన్‌లో ఇప్పటికే అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ, అవసరమైన గూడ్స్ సైడింగ్, సరుకుల లోడింగ్-అన్‌లోడింగ్ సదుపాయాల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జనరల్ మేనేజర్‌ను ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ విన్నపంపై జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించారు. ఈ ప్రతిపాదనపై సంబంధిత అధికారుల నుంచి నివేదిక తెప్పించుకొని, సాధ్యాసాధ్యాలను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సింగరేణి సంఘం కార్యాలయ కూల్చివేతపై విచారణ జరపాలి

*** బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: పౌర హక్కుల సంఘం**



భూపాలపల్లి,ప్రజా స్ఫూర్తి:భూపాలపల్లిలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయ ప్రహరీ గోడ కూల్చివేతపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నక్క నారాయణరావు డిమాండ్ చేశారు.సోమవారం భూపాలపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. కార్మిక సంఘాల కార్యాలయాలపై కక్షపూరిత చర్యలు ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు. కార్యాలయ కూల్చివేతకు చట్టబద్ధమైన అనుమతులు, విధివిధానాలు పాటించారా లేదా అనేది తేల్చాలన్నారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మున్సిపల్ చైర్మన్ కొమురయ్య గౌడ్ బాధ్యతను స్పష్టం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాని, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకుడు రాదండి దేవేందర్, టీఎస్‌యూఎస్ కార్మిక సంఘం నాయకులు మిట్టపల్లి కుమారస్వామి, నీరేటి రాజన్న, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, అసంఘటిత కార్మిక సంఘం నాయకులు ఐత బాబు, పార్వతక్క తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కేసీఆర్ కృషి మరువలేనిది

*** కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా కోర్టు, ఎస్పీ కార్యాలయం, కలెక్టరేట్, మెడికల్ కళాశాలను సందర్శించి న్యాయవాదులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జిల్లా కేంద్రంగా భూపాలపల్లి ఏర్పాటుతో పరిపాలనా సేవలు ప్రజలకు చేరువయ్యాయని గండ్ర పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్, మెడికల్ కళాశాల, ఆసుపత్రి నిర్మాణం, విద్యా సదుపాయాల అభివృద్ధితో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. జిల్లా ఏర్పాటుతో న్యాయవాదులకు కూడా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగాయని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

పంతంగిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- సర్పంచ్ శ్రీలత సుందర్



చౌటుప్పల్,ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ శ్రీలత సుందర్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత సుందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయ సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, జీపీవో ధన్వంత్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్, వార్డు సభ్యులు రత్నం శ్రీకాంత్, బోయ హరిత కిరణ్, అంతటి సౌజన్య ప్రవీణ్, బండ శేఖర్, పంచాయతీ కార్యదర్శి కె పద్మజ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొండెనరసింహ, మాజీ ఉప సర్పంచ్ బోయ అంబేద్కర్, కడగంచి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే జన్మ,ఈ జన్మలోనే సాధించాలి



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి:ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. 7 రోజుల శిబిరం మూడవ రోజు ఘనంగా జరిగింది. ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన జరిగిన సభకు,బామ్సేఫ్ రాష్ట్ర అధ్యక్షులు భూక్యా వీరన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ, “ఒకే జన్మ,ఈ జన్మలోనే సాధించాలి,” అని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ, “పక్తలు చెప్పిన విలువైన అంశాలను విద్యార్థినులు ఆచరణలోకి తీసుకోవాలి. తద్వారా మీ జీవితాన్ని అందరికీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవాలి,” అని సూచించారు.ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ చొప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ, యువత మంచి మార్గంలో నడవాలని కోరారు.ఈదుల పూసపల్లి బీరన్న గుడి వద్ద శ్రమదానం చేసి,రహదారిని శుభ్రం చేశారు. కార్యక్రమంలో రియాజ్,భార్గవి, రవి, భాగ్యలక్ష్మి,కళావతి, వాలంటీర్లు పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా కోమటిరెడ్డి మాధవరెడ్డి నియామకం

: - హర్షం వ్యక్తం చేసిన మండల పిఆర్టియు టీఎస్ నాయకులు

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పీఆర్టీయూ టీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా గౌరవ అధ్యక్షునిగా కోమటిరెడ్డి మాధవరెడ్డి నియామకం చేసినట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ టీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్, వీరారెడ్డిలు జిల్లా గౌరవ అధ్యక్షునిగా కోమటిరెడ్డి మాధవరెడ్డిని నిర్వహించారు.వారు నిర్ణయించిన విధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ పీఆర్టీయూ టీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షునిగా నియామక పత్రాన్ని చౌటుప్పల్ మండల పీఆర్టీయూటీఎస్ అధ్యక్షుడు, జడ్పీహెచ్ఎస్ లింగోజిగూడెం ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న కోమటిరెడ్డి మాధవరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాధవరెడ్డి మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా గౌరవాధ్యక్షులుగా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సంఘ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలను గుర్తించి, వాటి



పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు, సంఘ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అకాడమిక్ కమిటీ చైర్మన్ జాలిగామ రామ్మోహన్ రావు, జిల్లా గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ తంగెళ్ల సురేందర్ రెడ్డి, పూర్వ పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు మోటే సత్తయ్య, పూర్వ జిల్లా క్రీడల కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసు, జిల్లాలోని 17మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వివిధ హోదాల్లో ఉన్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

*** కోమటిరెడ్డి మాధవరెడ్డి నియామకం పట్ల హర్షం**

పీఆర్టీయూ టీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షునిగా కోమటిరెడ్డి మాధవరెడ్డి నియామకం పట్ల చౌటుప్పల్ మండల పీఆర్టీయూ టీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

భద్రాద్రి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

*** ముత్యాల విశ్వనాధం**

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి, నష్టపోయిన అన్నదాతలకు ఎకరాకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతులు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు డిమాండ్ల వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాధం మాట్లాడుతూ..



పాలకుల నిర్లక్ష్యంతో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ , స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు గిట్టుబాటు మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్, నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, పూర్ణచందర్ రావు, వై ఎస్ గిరి, గుర్రం వెంకటేశ్వర్లు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

- గంజాయి పై 'కనచ్'తో ఉక్కుపాదం

*** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

మొక్కకు 50 రివార్డు

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :ఆపరేషన్ కవచ్‌లో భాగంగా ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుకుంటా గ్రామ శివారులో అర్ధరాత్రి తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన అశోక్, వైభవ్ అనే ఇద్దరు వ్యక్తులు కారులో గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా సిబ్బంది పట్టుకున్నారు. ఈ కేసులో నిందితులపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, గంజాయి తరలింపునకు ఉపయోగించిన కారు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆపరేషన్ కవచ్‌లో భాగంగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి గంజాయి పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన ఏఆర్ఎస్ఐ



జావిద్ అలీ ఖాన్, సిబ్బంది రాము, శేషారావులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి, ప్రశంసా పత్రాలు, నగదు రివార్డులు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో గంజాయి అక్రమ సాగు, రవాణా, విక్రయాల నియంత్రణకు పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు, అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు 8712659973 నంబర్కు వాట్సప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గంజాయి సాగుకు సంబంధించిన సమాచారాన్ని అందించిన వారికి ఒక్కో మొక్కకు రూ.50 చొప్పున నగదు రివార్డు అందజేస్తామని వెల్లడించారు.

బిట్స్ పాఠశాల చైర్మన్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలి

*** జిల్లా కలెక్టర్‌కు ఆర్టీఐ కార్యకర్త కుసుమ రామకృష్ణ వినతి**

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): భూపాలపల్లి పట్టణంలోని మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిట్స్ పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సమాచార హక్కు చట్టం కార్యకర్త కుసుమ రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్‌లో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. గతంలో మూతపడిన శాంతినికేతన్ విద్యాలయం రెన్యువల్, షిఫ్టింగ్



ప్రక్రియలో తప్పుడు పత్రాలు సమర్పించినట్లు ఆరోపించారు. సమాచార హక్కు చట్టం ద్వారా పాఠశాలకు సంబంధించిన పూర్తి వివరాలు కోరగా, శాంతినికేతన్ గుర్తింపును రద్దు చేసుకుని బిట్స్ పేరుతో కొత్త ఫైలు సమర్పించి ప్రారంభ అనుమతులు పొందినట్లు తెలిసిందన్నారు.శాంతినికేతన్ పాఠశాల యూడైస్ లో నమోదైన విద్యార్థుల అడ్మిషన్లను భూపాలపల్లిలోని బిట్స్ పాఠశాలలో నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వాన్ని మోసం చేసినట్లు తేలితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. మహేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలోని బిట్స్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

శ్రీకర్ సీడ్స్ సంస్థపై చర్యలు తీసుకోవాలి

*** ప్రజావాణిలో ఆర్డీవోకు రైతుల ఫిర్యాదు**

హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: శ్రీకర్ సీడ్స్ కంపెనీ ప్రతినిధులు చెప్పిన మాటలు నమ్మి వరి సాగు చేసి తీవ్రంగా నష్టపోయామని, తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కోరుతూ రైతులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేయడంతో పాటు సంబంధిత కంపెనీ ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. అంతకపేటకు చెందిన బదనపురం మొగిలి (రేషన్ డీలర్), జీలుగుల గ్రామానికి చెందిన మెరుగు శ్రీనివాస్‌రెడ్డి శ్రీకర్ సీడ్స్ కంపెనీకి సంబంధించిన వ్యవహారాల్లో తమను సంప్రదించారని పేర్కొన్నారు. తమ బావుల వద్దకు వచ్చి శ్రీకర్ సీడ్స్ వరి విత్తనాలు సాగు చేస్తే ఎకరానికి రూ.70 వేల వరకు చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.వారి మాటలు నమ్మి గత యాసంగి సీజన్‌లో వరి



సాగు చేయగా, ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పండిన ధాన్యాన్ని తీసుకెళ్లినప్పటికీ తమకు చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వలేదని ఆరోపించారు.ఈ విషయమై హుస్నాబాద్ సీఐ శ్రీధర్ ను కలిసి ఫిర్యాదు చేయగా, నెల రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. గడువు ముగిసిన తర్వాత తిరిగి సంప్రదించగా, డబ్బులు లేవని చెప్పడంతో పాటు తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో సోమవారం ప్రజావాణిలో మరోసారి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.రాష్ట్రమంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ స్పందించి సంబంధిత కంపెనీ, ప్రతినిధులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులను ఆదేశించాలని తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేశారు.

జనగామలో ఘనంగా సమాచార హక్కు చట్ట దినోత్సవం




జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సమాచార హక్కు చట్టం-2005 దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, ప్రజలకు ఉన్న హక్కులు, ప్రభుత్వ పాలనలో పారదర్శకత అవసరతపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకొని, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల వివరాలను చట్టబద్ధంగా పొందేందుకు సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో ఈచట్టం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

ఆయుదాలతో వీడియో చేసి... కటకటాల పాలు



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :సోషల్ మీడియాలో ఆయుధాలతో వీడియోలు చిత్రీకరించి పోస్టు చేస్తూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని మావల ఎస్హెచ్ఓ బి.డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.వివరాల్లోకి వెళితే.. ఈ నెల 11వ తేదీన కేఆర్కే కాలనీ, కరీం చికెన్ సెంటర్ సమీపంలో కొందరు వ్యక్తులు కత్తులు, ఆయుధాలతో వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు మావల ఎస్ఐ కె. రాజశేఖర్ రెడ్డి సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.విచారణలో మొహితే వికాస్ (28), బండి శశాంక్ (23) తమ స్నేహితులైన గైక్వాడ్ లవ్, వంశీ, షెల్కే సందీప్‌లతో కలిసి ఆయుధాలతో వీడియోలు చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్టు చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. ప్రజల్లో భయాన్ని సృష్టించాలనే ఉద్దేశంతో కత్తులు, కత్తుల్లాంటి ఆయుధాలతో వీడియోలు రూపొందించినట్లు విచారణలో వెల్లడైంది. బండి శశాంక్ మోటార్ సైకిల్ విడిభాగాలతో తయారు చేసిన ఆయుధాన్ని ఉపయోగించినట్లు తెలిపాడు. ఆ ఆయుధాన్ని 15 రోజుల క్రితమే గుర్తుతెలియని వ్యక్తికి విక్రయించినట్లు పేర్కొన్నారు.సోషల్ మీడియాలో వీడియో వైరల్ కావడంతో పోలీసులు స్పందించి విచారణ చేపట్టారు. వీడియో పోస్టు చేసిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మావల పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 695/2026, ఆయుధాల చట్టం సెక్షన్ 4 r/w 25(1B)(b) కింద కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసే రిమాండ్‌కు తరలించామని తెలిపారు.సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలి. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా ఆయుధాలను ప్రదర్శించడం, వాటితో వీడియోలు చిత్రీకరించి ప్రచారం చేయడం వంటి చర్యలకు పాల్పడవద్దని మావల ఎస్హెచ్ఓ బి.డి. ప్రేమ్ కుమార్ హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్ :శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణంలోని పతంజలి యోగ సెంటర్‌లో కొలువుదీరిన భవానీ మాతను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దర్శించుకున్నారు.దేవీ నవరాత్రులలో భాగంగా కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన పూజ అన్న వితరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్ మాజీ కౌన్సిలర్లు రేటికల్ నందీశ్వర్, యుగంధర్,చెట్ల నర్సింహులు,పాలమాకుల చెన్నయ్య,కంటెస్టెంట్ కౌన్సిలర్లు నక్కల వెంకటేష్,రాజేందర్ సింగ్ ,లింగం దాన సర్పంచ్ నాగిల వెంకటేష్,మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ యారం రాంరెడ్డి, నాయకులు శ్రీకాంత్ గౌడ్,దినేష్ సాగర్, భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులకు మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ పరామర్శ

చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:మండలంలోని చిన్నముల్కనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,జెపిఆర్ ఫౌండేషన్ చైర్మన్,ప్రముఖ సామాజిక సేవకులు ముప్పిడి జయప్రకాష్ రెడ్డి తండ్రి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఇంద్రారెడ్డి ఇటీవల మృతి చెందాగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ వారి కుమారులైన ముప్పిడి జయప్రకాష్ రెడ్డి,సత్యప్రకాష్ రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు.ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఇంద్రారెడ్డి మృతికి గల కారణాలను,కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రారెడ్డి ప్రధానోపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలిపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.గతంలో ముల్కనూర్ గ్రామాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత తీసుకున్న సమయంలో,గ్రామాభివృద్ధి కోసం ఇంద్రారెడ్డి అన్ని రకాలుగా ఎంతో సహకరించారని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.అలాంటి ఆదర్శవంతమైన మంచి మనిషి ఈరోజు మన మధ్య లేకపోవడం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మెడికేర్ హాస్పిటల్ చైర్మన్ ముప్పిడి రాజశేఖర్ రెడ్డి,మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ ముప్పిడి నరసింహారెడ్డి,నాయకులు పెసరి రాజేశం,భూస ఆయిలయ్య,ముప్పిడి రాజిరెడ్డి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాసంగి ఆరుతడి పంటల పై వీడియో అవగాహన



కౌడిపల్లి (ప్రజాస్ఫూర్తి): కౌడిపల్లి మండల కేంద్రంతో పాటు తునికి నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగిలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి, ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రైతులకు నష్టాలు రాకుండా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని,స్వల్పకాలిక పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు తదితర పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రైతు తన ప్రాంతాల్లోని భూగర్భ జలాల పరిమితిని తెలుసుకున్న తర్వాతే పంటను ఎంపిక చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డి ఎల్ పి ఓ సురేష్ బాబు, ఏడిఏ పుణ్యవతి, తాసిల్దార్ కృష్ణ , ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రామారావు, ఎంఈఓ స్వప్న, ఏఈఓ సాహితి , సౌజన్య మరియు రైతులు పాల్గొన్నారు.

ఏలినినో ప్రభావం నుండి ప్రజలను కాపాడాలని అమ్మవారికి పూజలు



ప్రజాస్ఫూర్తి,షాద్నగర్:నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నందిగామ మండల కేంద్రంలో శివాజీ యూత్, దుర్గామాత సేవాసమితి అధ్యక్షుడు చించేటి శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో సర్పంచ్ కొమ్ము కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ లువార్డు సభ్యులు అగ్గిప్రసాద్, మండల వార్డు సభ్యుల సంఘం అధ్యక్షుడు శివగళ్ల సురేష్, కిట్టు, ఏఎంసీ డైరెక్టర్ నర్సింలు, విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు బి కృష్ణ, ఉప్పల శ్రీనివాస్ , నాయకులు శ్రీకాంత్ గౌడ్ , రేగొండ రంజిత్ రెడ్డి, శివగల్ల సుమన్, కేశమోని రామచంద్రి, బాలరాజ్, పాత్రికేయులు సార రవి, సంతోష్, శ్రీహరి గౌడ్ ,చంద్రం, వెంకటేష్ గౌడ్,అగ్గిసూరి,చించేటి శివ, నాయకులు ఉప్పు చంద్రశేఖర్ రెడ్డి, బోర్ర ప్రవీణ్ కుమార్ రెడ్డి, వంకాయల కరుణాకర్ రెడ్డి, బంటు, బంగారం, పబ్బతి కరుణాకర్, బోర్ర రమేష్, పూర్ణం శ్రీకాంత్, అభిరామ్, దిలీప్, తదితరులు ఉన్నారు.

ఎఫ్ఎంజీ వైద్యుల నిరసన



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:తెలంగాణ ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్ రొటేటరీ మెడికల్ ఇంటర్న్‌షిప్ (సీఆర్ఎంఐ) చేస్తున్న ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్లు (ఎఫ్ఎంజీలు) స్టైఫండ్ సమానత్వం కోసం నిరసనకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా ప్రభుత్వాస్పత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఈసందర్భంగా పలువురు ఎఫ్ఎంజీలు మాట్లాడుతూ విదేశాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసి, ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ ఎగ్జామినేషన్ (ఎఫ్ఎంజీఈ)లో ఉత్తీర్ణులైన తాము ఇతర ఇంటర్న్‌లతో సమానంగా విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వాసుపత్రుల్లో ఓపీడీ, వార్డులు, క్యాజువాలిటీ, అత్యవసర విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ పలువురు ఎఫ్ఎంజీ ఇంటర్న్‌లకు స్టైఫండ్ అందడం లేదని, మరికొందరికి నెలకు కేవలం రూ.5 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) మార్గదర్శకాలు, సంబంధిత ఉత్తర్వుల ప్రకారం అర్హులైన ఎఫ్ఎంజీ ఇంటర్న్‌లకు ఇతర ఇంటర్న్‌లతో సమానంగా నెలకు రూ.29,792లు స్టైఫండ్ చెల్లించడంతోపాటు, అర్హత ఉన్న కాలానికి సంబంధించిన బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్టైఫండ్ సమస్య పరిష్కారం కోరుతూ గతనెల 23న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), తెలంగాణకు వినతిపత్రంతోపాటు సంబంధిత ఆధారాలను సమర్పించినట్లు ఎఫ్ఎంజీ ఇంటర్న్‌లు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు సంతృప్తికరమైన లిఖితపూర్వక పరిష్కారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, వైద్య విద్యాశాఖ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఈ నెల 14వ తేదీ నుంచి డీఎంఈ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. తమ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి, అర్హులైన ఎఫ్ఎంజీ ఇంటర్న్‌లకు సమాన స్టైఫండ్ అమలు చేయాలని డీఎంఈ, ఆరోగ్యశాఖ, తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు.

పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

*** కమిషనర్ దివ్య దేవరాజన్ కు వినతి**



ప్రజాస్ఫూర్తి,భైంసా: హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ కలిసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు.వీబీ-జీ రామ్‌జీ పథకం ద్వారా మెటీరియల్ పేమెంట్స్ కింద పొలంబాట పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, మురికి కాలువలు, ఐకేపీ భవనాలు, గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నూతన రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కమిషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పట్టేపూర్ సతీష్ రెడ్డి, ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఉన్నారు.

అల్పాహార పథకానికి దివిస్ సహకారం

- **సి ఎస్ ఆర్ నిధుల నుంచి రూ.12.18కోట్ల ఆర్థిక సహకారం**
- **50వేల మంది విద్యార్థులకు ప్రయోజనం**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించడమే లక్ష్యంగా అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో చేపడుతున్న వంటశాల నిర్మాణ పనులకు దివిస్ పరిశ్రమ మేనేజర్ కిషోర్, హెచ్ కె ఎం చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీ సత్య చంద్ర గౌర దాస స్వామీజీలు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా దివిస్ పరిశ్రమ మేనేజర్ కిషోర్ మాట్లాడుతూ దివీస్ పరిశ్రమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో రూ.12,18,62,700ల ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. పథకం ద్వారా సుమారు 50వేల మంది విద్యార్థులకు అల్పాహార పథకం ద్వారా ప్రయోజనం కలగదన్నారు. హెచ్ కె ఎం చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీ సత్య చంద్ర గౌర దాస స్వామీజీ మాట్లాడుతూ విద్యార్థులకు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు చదువుపై ఏకాగ్రత పెంపొందించుకునేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం ఎంతో అవసరమన్నారు. దివిస్ పరిశ్రమ ఈ ఆర్థిక సహకారం ప్రశంసనీయమన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్న ఈ కార్యక్రమం వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయనుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కౌంతేయ దాస స్వామీజీ, శ్రీకృష్ణప్రేమ దాస స్వామీజీ, శ్రీ సద్గుణ భక్త దాస స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాల దందాలో మాజీ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ అరెస్ట్

*** జిల్లా ఎస్పీ నితికా పంత్**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి: నకిలీ పత్తి విత్తనాల అక్రమ కొనుగోలు, విక్రయాలు , రవాణాను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నితికా పంత్ ఆదేశాల మేరకు నిర్వహించిన విస్తృత దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో జిల్లా టాస్క్ ఫోర్స్ విభాగంలో సబ్ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన సేగ్యం వెంకటేష్ ఈ అక్రమ వ్యాపారంలో కీలక పాత్ర పోషించినట్లు ఆధారాలు లభించడంతో పోలీసులు అతనిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.ఈ కేసు వివరాల్లోకి వెళితే, ఈ ఏడాది ఆగస్టు 11న ఆదిలాబాద్ రహదారి సమీపంలో నకిలీ విత్తనాలు రవాణా అవుతున్నాయనే సమాచారంతో ఆసిఫాబాద్ పోలీసులు, మండల వ్యవసాయ అధికారి కలసి ఒక వాహనాన్ని తనిఖీ చేశారు. ఆ తనిఖీల్లో షేక్ సల్మాన్, ఆరె వేణుగోపాల్ రెడ్డి అనే వ్యక్తుల వద్ద నుంచి సుమారు రెండు క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. అనంతరం నిందితులను పోలీసు కస్టడీలోకి తీసుకుని విచారించగా, మాజీ ఎస్ఐ వెంకటేష్ సహకారం బయటపడింది. ప్రతి కిలో విత్తనానికి వందరూపాయల కమీషన్ ప్రాతిపదికన సదరు ఎస్ఐ వీరికి సహకరించినట్లు నిందితులు ఒప్పుకున్నారు. అదనంగా నిర్వహించిన విచారణలో నెన్నెల మండలంలోని ఒక పౌల్ట్రీ ఫారంలో దాచిన మరో రెండు క్వింటాళ్ల విత్తనాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తు అధికారులు ఫోన్ సంభాషణల ఆధారాలు, సాంకేతిక సమాచారం ఇతర ఆధారాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాత మాజీ ఎస్ఐ వెంకటేష్ ప్రమేయం నిరూపణ కావడంతో అతనిని మూడవ నిందితుడిగా చేర్చారు. కాగజ్‌నగర్‌లోని ఆయన నివాసంలో అతడిని అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ ముఠా ద్వారా ఇప్పటివరకు సలబై క్వింటాళ్ల నకిలీ విత్తనాలు సరఫరా అయినట్లు,వీటిపై ఆసిఫాబాద్ మరియు రెబ్బెన పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు నకిలీ విత్తనాలకు సంబంధించి మొత్తం 17 కేసులు నమోదు చేసి, 53 మంది నిందితులలో 37 మందిని అరెస్ట్ చేశామని జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ చర్యల్లో రూ.54,54,518 విలువైన 23.17 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రైతులను మోసం చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడే అక్రమార్కులు ఎంతటివారైనా, వారి హోదా లేదా పలుకుబడితో సంబంధం లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా అధీకృత డీలర్ల వద్దే రశీదులతో సహా కొనుగోలు చేయాలని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో

ఘనంగా 'ప్రారంభ్ 2k26' స్వాగత వేడుకలు



పాలేరు, ప్రజా స్ఫూర్తి: ఖమ్మం రూరల్ పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ లో నూతనంగా ఇంజినీరింగ్ విద్యలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'ప్రారంభ్ 2k26' పేరుతో స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జైరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టి ఏ ఎస్ కె) జిల్లా మేనేజర్ దినేష్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలపతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన తో ఈ కార్యక్రమం ప్రారంభంచేసారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ జైరాం మాట్లాడుతూ విద్యార్థులు ఇంజినీరింగ్ విద్య ప్రాధాన్యతను తొలి సంవత్సరం నుంచే గుర్తించి, తమ భవిష్యత్తుకు పటిష్టమైన పునాది వేసుకోవాలని సూచించారు. నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్యను ప్రణాళికాబద్ధంగా అభ్యసిస్తూ, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో వేగంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు గమనిస్తూ, నూతన సాంకేతిక అంశాలపై నిరంతరం శిక్షణ పొందాలని తెలిపారు. (టి ఏ ఎస్ కె) జిల్లా మేనేజర్ దినేష్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగంగా చోటు చేసుకుంటున్న మార్పులు విద్యార్థులకు అనేక అవకాశాలతో పాటు కొత్త సవాళ్లను కూడా తీసుకువస్తున్నాయని తెలిపారు. ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో అతిథులను, కళాశాల అధ్యాపకులను, తల్లిదండ్రులను అలరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుక సందడిగా సాగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటాచలపతి ,కలశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,ట్రైనింగ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి



వలిగొండ, ప్రజాస్ఫూర్తి:వలిగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సోమవారం జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు గత నెల 21 ,29 తేదీలలో వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన డీజిల్ దొంగతనం కేసులో అతి చాకచక్యంగా దొంగలను పట్టుకుని కేసును చేదించడంతో ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు అతి తొందరలో కేసును చేదించి దర్యాప్తు పూర్తి చేసినందుకు శ్రీకాంత్ రెడ్డి కి ఈ గుర్తింపు లభించింది ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తాను ప్రశంస పత్రం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ముసుముందు కూడా తన వృత్తిని మరింత సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

విద్యుత్ షాక్ కు గురైన యువకుడు చికిత్స పొందుతూ మృతి

*** పండుగ పూట ముల్కనూర్ లో విషాదం..**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:బతుకమ్మ,దసరా పండుగ సందర్భంగా గ్రామంలో విద్యుత్ బల్బులు వేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందడంతో ముల్కనూర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన కత్తెరమల్ల రమేష్ (31) ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నాడు.ఈ నెల 6న ఉదయం 10గంటల సమయంలో సర్పంచ్ సాంబారి భారతమ్మ,సర్పంచ్ భర్త సాంబారి కొమురయ్య, భూమండ్ల కళ్యాణ్, పందిపెళ్లి నిఖిల్ అను వ్యక్తులు రమేష్‌ను బలవంతంగా స్ట్రీట్ లైట్ రిపేర్ చేయడానికి తీసుకువెళ్లి నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాదానికి గురి చేశారని మృతుడి పెద్దనాన్న కత్తెరమల్ల వెంకటి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.గ్రామంలో విద్యుత్ బల్బులు వేసేటప్పుడు ఎవరూ విద్యుత్ అధికారుల నుండి ఎలాంటి ఎల్ సి తీసుకోకుండా, కనీస భద్రతా చర్యలు పాటించకుండా రమేష్ చేత బలవంతంగా పని చేయించారని తెలిపారు.దింతో రమేష్ ప్రమాదవశాత్తూ తీవ్రమైన విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే తీవ్రంగా పడినట్లు పేర్కొన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ రమేష్ పరిస్థితి విషమించి సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు.బాధితుడి పెద్దనాన్న కత్తెరమల్ల వెంకటి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సదరు నలుగురి నిర్లక్ష్యం కారణంగా మరణానికి కారణమైనందుకు గానూ చట్టపరమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

*** మాజీ ఎమ్మెల్యే అరెజయ్య యాదవ్**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:షాద్‌నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని పద్మారం చౌరస్తాలో ఉమ్మడి కొందుర్గ్ మండల ముఖ్య నాయకులతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమావేశమయ్యారు. రానున్న మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ, డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. ప్రతి అర్హుడైన పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

రైతులకు 18 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వాలి

గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి: వ్యవసాయానికి రోజుకు కనీసం 18 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ప్రజా సంఘాలు, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. విద్యుత్ కోతలతో వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం కలుగుతోందని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులకు ఇబ్బందులుఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్.కె. యాకూబ్ మాట్లాడుతూ.. బోర్లు, బావుల కింద పంటలు సాగు చేస్తున్న రైతులకు కనీసం సక్రమంగా విద్యుత్ సరఫరా చేయలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. గతంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా అందించేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నయని ఆరోపించారు. గృహ వినియోగదారులకూ తప్పని కష్టాలువిద్యుత్ సరఫరాలో అంతరాయాలు కేవలం రైతులకే పరిమితం కాకుండా గృహ వినియోగదారులనూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని యాకూబ్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖలో తగినంత సిబ్బంది



లేకపోవడంతో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించడంలో జాప్యం జరుగుతోందని అన్నారు.ధర్నాలో పాల్గొన్ననాయకులు,రైతులు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి యానాల సోమయ్య, అధ్యక్షుడు రాయిరాల శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి దోసపాటి భిక్షం, మీసాల మట్టయ్య, బి. శ్రీనివాస్, గుండెపురి సైదులు, గూడెపు లక్ష్మయ్య, దొంతగాని లక్ష్మయ్య, ఎం. వీరస్వామి, అంబటి వెంకటయ్య, చామకూరి సైదులు, యానాల గోపి, జి. పెంటయ్య, మీసాల సైదులుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిరాకరించవద్దు

*** ఆదుకోండి కలెక్టర్ కు గిరిజనుల వినతి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:బయ్యారం మండలం,కాచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిరాకరించకుండా, యథావిధిగా మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ,గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో వినతి పత్రం అందజేసిన అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ, "మా గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. జాబితాలో మా పేర్లు కూడా వచ్చాయి. కానీ వెరిఫికేషన్ కు వచ్చిన గ్రామ పంచాయతీ సెక్రెటరీ, మీకు రేకుల ఇళ్లు ఉన్నాయని,ఆర్ ఓ ఎఫ్ ఆర్ అటవీ హక్కు పట్టా భూములు ఉన్నాయని, 5 ఎకరాల భూమి ఉందని చెప్పి ఇళ్లను నిరాకరిస్తున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు."మాది ఏజెన్సీ ప్రాంతం. మాకున్నవి కేవలం అడవి హక్కు పట్టాలే.ఇవి వర్షాధార భూములు, మార్కెట్ విలువ లేనివి. ఈ పట్టాలు ఉన్నాయనే కారణంతో మంజూరైన ఇళ్లను ఆపవద్దు. మేమంతా కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేదలం. మంజూరైన ఇళ్లను యథావిధిగా మంజూరు చేసి, మాకు న్యాయం చేయాలని కలెక్టర్ ని వేడుకుంటున్నాము," అని వారు విజ్ఞప్తి చేశారు.అటవీ హక్కు పట్టాలు ఉన్న పేద గిరిజనులకు సైతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాచనపల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పర్షిక రాజు, ఎస్.కె. యూసుఫ్, బానోతు రాంబాబు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సూర్యాపేట మార్కెట్‌ను రైతులకు మరింత చేరువ చేస్తా



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ను రైతులకు మరింత చేరువ చేస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన గాల్‌వాల్యూమ్ షెడ్డుకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పాల్గొని మాట్లాడారు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ ను రాష్ట్రంలోనే ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎండి ఫసియోద్దిన్, మార్కెట్ సిబ్బంది,మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యం డి షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యాపారులు, హమాలి కార్మికులు, స్వీపర్లు తదితరుల కార్మికులు పాల్గొన్నారు.

నూతన వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ప్రజా ట్రస్ట్ చైర్మన్ బొస్లే మోహన్ రావు పటేల్

ప్రజాస్ఫూర్తి,భైంసా: ధర్మాబాద్ పట్టణంలోని రుద్ర డ్రెస్సెస్ షాప్ ప్రారంభోత్సవ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా మోహన్‌రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పాటిల్ కార్యక్రమనికి హాజరై తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి నూతన డ్రెస్సెస్ షాప్‌ను ప్రారంభించడం జరిగింది. షాప్ యజమాన్యులకు అభినందించారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ జాదవ్ , స్థానికులు, రుద్ర డ్రెస్సెస్ షాప్ యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలిపారు.

కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ప్రారంభించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, నేరాల గుర్తింపు, దర్యాప్తును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలు, పోలీస్ స్టేషన్లలోని కెమెరాలను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం మొత్తం



467 సీసీటీవీ కెమెరాలను ఈ కేంద్రానికి అనుసంధానం చేయడంతో జిల్లాలో నిఘా వ్యవస్థ మరింత బలోపేతమైందన్నారు. ఈ వ్యవస్థద్వారా ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు, అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడం, నేరాల నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించడం సులభతరం కానుందని వివరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులకీ అన్యాయం

గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:పొనుగోడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పారదర్శకత పాటించకుండా అధికారులు రాజకీయ నాయకులు కుమ్మక్కై అర్హులైనా నిరుపేదలకు నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని పొనుగోడు గ్రామానికి చెందిన వికలాంగ యువకుడు మద్దెమడుగు అరవింద్ ఈరోజు గ్రీవెన్స్ డే లో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గారికి అర్జీ పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిబంధనల ప్రకారం ప్రభుత్వం 5 % ఇండ్లు వికలాంగులకు కేటాయించాలని చెప్పిన క్షేత్ర స్థాయిలో అధికారులు మాత్రం పూర్తిగా పక్కన పెట్టారన్నారు. సంవత్సరానికి లక్ష యాభై వేల రూపాయల లోపు ఆదాయం ఉన్నవారికి మాత్రమే ఇవ్వాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా సంవత్సర ఆదాయం మూడు లక్షల పైబడిన



వారికి, ఫోర్ వీలర్ కలిగిన వారికి, ఒకే కుటుంబ సభ్యులపై నాలుగు ఎకరాల పైగా భూమి ఉన్న వారు ఫైరవి ద్వారా లబ్ధిదారులుగా మారిపోయారన్నారు. ఈ విషయం పై ఎంపీడీఓ, కలెక్టర్ తక్షణమే స్పందించి అనర్హులను తొలగించి నిజమైన నిరుపేద అర్హులకు అందించాలని ఇందిరమ్మ ఇండ్లల్లో జరుగుతున్న అక్రమాలపై ఏసీబీ తో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు.

నోటీసులివ్వకుండా ఇళ్ల కూల్చివేత

*** కలెక్టరేట్ ఎదుట బాధితుల ధర్నా.. కలెక్టర్‌కు ఫిర్యాదు**

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):తాడిచర్ల పరిధిలోని శాత్రాజ్‌పల్లి బ్లాక్ 2 సింగరేణి బొగ్గు గని ప్రాంతంలో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి ఇళ్లను కూల్చివేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మకు ఫిర్యాదు చేశారు. తాడిచర్ల సర్పంచి బండి స్వామి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌కు చేరుకున్న బాధితులు వినతిపత్రం అందజేసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.బంగారం కుదువపెట్టి, అప్పులు చేసి రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఖర్చు చేసి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేశారని వాపోయారు. ఈ ఘటనపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించి



తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకుంటే ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

కలెక్టర్‌తో మాజీ ఎమ్మెల్యే చర్చ

కలెక్టరేట్‌కు వచ్చిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని బాధితులు కలిసి తమ సమస్యను వివరించారు. న్యాయం చేయాలని కోరారు. స్పందించిన ఆయన కలెక్టర్ రాహుల్‌శర్మతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టర్ బాధితుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ 2 బాధితులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

: కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ ఉత్సవాల పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మగౌరవానికి, పూల సంబరాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ పండుగ విశిష్టతను భావితరాలకు తెలియజేస్తూ, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

*** వారంలోగా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై 67 అర్జీలను స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం చేయరాదని, తీసుకున్న చర్యలు, పురోగతి వివరాలను సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి అర్జీల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ మన సంస్కృతికి ప్రతీక

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ రాజర్షిషా, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, ఆదిలాబాదు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ మన సంస్కృతి కి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. పూలను దైవంగా భావించి పూజించే అద్భుతమైన సంస్కృతి మన బతుకమ్మ పండుగ సొంతమన్నారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి అతిథులు బతుకమ్మ పాటలపై ఆడారు.అనంతరం సివిల్ సర్వీస్ ఆటలకు జిల్లా నుండి ఎంపికైన క్రీడాకారులను కలెక్టర్ శాలువాతో సత్కరించే అభినందించారు.

ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురానున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం. శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి

*** శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ, శంకుస్థాపన**

*** ఆలయ నిర్మాణానికి పలువురు దాతల విరాళాల ప్రకటన**

ప్రజాస్ఫూర్తి,ఖమ్మం జిల్లా: ఖమ్మం ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం శుభసూచకమని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని కొత్తగూడెం అల్లీపురంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, రాష్ట్ర వ్యవసాయ,



మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి భూమి పూజ, శంకుస్థాపన నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య హోమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో శ్రీవారి భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., కొత్తగూడెం, సత్తుపల్లి ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివ రావు, మట్టా రాగమయి దయానంద్, టీటీడీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎ. శరత్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, తదితరులు పాల్గొన్నారు. శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న ఖమ్మం నగరంలో టీటీడీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో శుభప్రదమని అన్నారు. దేశంలో ఏ శుభకార్యాన్ని ప్రారంభించినా రైతులు, కుమ్మరులు సహా అన్నివర్గాల ప్రజలు ముందుగా భగవంతుడిని స్మరించుకుని తమ పనులను ప్రారంభిస్తారని తెలిపారు. భగవంతుడిని స్మరించుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగమని అన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రస్తుత టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు టెలివిజన్ మాధ్యమం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఖమ్మం నగరానికి విచ్చేసేందుకు నేడు తొలి అడుగు పడిందని అన్నారు. ఆశ్వయుజ మాసం సోమవారం నాడు ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి శంకుస్థాపన జరగడం దైవ సంకల్పమని పేర్కొన్నారు. స్వామివారు ఖమ్మం నగరాన్ని పవిత్రం చేసేందుకు స్వయంగా ఇక్కడకు వస్తున్నారని, ప్రజలందరికీ ఆశీస్సులు అందించనున్నారని తెలిపారు.అనంతరం ఆలయ నిర్మాణానికి విరాళాలు ప్రకటించిన దాతల వివరాలను మంత్రి వెల్లడించారు. ఎంపీ బండి పార్థసారథి రెడ్డి రూ.60 లక్షలు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.50 లక్షలు, ఎమ్మెల్సీ తాతా మధు రూ.25 లక్షలు విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో భోజన ఏర్పాట్లు చేసిన వ్యక్తి కూడా ఆలయ నిర్మాణానికి అదనంగా రూ.11 లక్షలు విరాళంగా అందించారు. విరాళాలు ప్రకటించిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామిపై భక్తి, విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు అందించి ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ప్రజా ప్రతినిధులు రాయల నాగేశ్వర రావు, విద్యుత్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, దేవాదాయ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.